జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, జనవరి 2025




జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 01, జనవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, జనవరి 2025

డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"




## నూతన సంవత్సర శుభాకాంక్షలు



## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్




మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో






బోడెపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

### తెలుగు ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు
## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**అమరావతి, మహానాడు:** తెలుగు ప్రజలు అందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు. 2025లో మీకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నాను. 2024లో సంవత్సరంలో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోంది. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలను ఆవిష్కృతం చేశాం. పేదవాడి భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి మిగతా.. 2లో

### పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే
# నిజమైన సంక్షేమం




- దేశంలోనే 64 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- ప్రతి నెలా రూ. 4 వేలు పింఛను ఇచ్చే రాష్ట్రమూ ఒక్క ఏపీనే
- గత విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది
- విర్రవీగిన వారికి ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారు
- నాకు ప్రజలే హైకమాండ్, నేను సమాధానం చెప్పాల్సింది ప్రజలకే
- గోదావరి జలాలను బనకచర్లకు తీసుకెళ్లగలిగితే రాష్ట్ర ముఖ చిత్రం మారిపోతుంది
- పల్నాడు జిల్లా యలమందల గ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**నరసరావుపేట,మహానాడు:** పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, పేదరికం లేని సమాజమే తన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైందని, ఇంటి నుంచి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు కూడా లేవని అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని, తాను అలాంటి సీఎం కాదని, సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యత అని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఏం లేదని, 5 కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావు పేట నియోజకవర్గం యలమందలలో పించన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మిగతా.. 2లో



## బెల్ట్ షాపులపై ఉక్కు పాదం

- మరో 340 మద్యం షాపులకు వారం రోజుల్లో నోటిఫికేషన్
- గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు
- రిటైల్ షాపుల మార్జిన్ 10.5 శాతం నుంచి 14 శాతానికి పెంచుతూ నిర్ణయం
- రూ.99 లకు మద్యంతో పాటు, అందుబాటులో అన్ని బ్రాండ్లు
- బెల్ట్ షాపులపై కఠిన వైఖరి.. టెక్నాలజీ ద్వారా మద్యం అమ్మకాలు ట్రాక్ చేయాలని ఆదేశం
- ఎక్సైజ్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, మహానాడు:** ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతంషాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారు లను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3,396 మద్యం షాపులు ఉండగా ఇందులో 10 శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, బలిజ, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు.

షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు. ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు... ఆ వివరాలను సిఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మద్యం రిటైల్ షాపులకు ఇచ్చే మార్జిన్‌ను కూడా పెంచుతూ ముఖ్యమంత్రి నిర్ణయం మిగతా.. 2లో



### 2024 ఇన్‌స్పైరింగ్
## సంవత్సరం!

- టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:** 2024 ఇన్‌స్పైరింగ్ సంవత్సరం... వ్యూహాత్మకంగా ముందుకెళ్లడంతో ఈ ఏడాది ఎన్నికల్లో తిరుగులేని విజయం దక్కిందని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తలతో మంగళవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు. మీ కుటుంబాల్లో వెలుగులు నిండి సంతోషంగా ఉండాలని మిగతా.. 2లో

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన విజయానంద్

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సాయంత్రం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ సీఎస్‌గా పనిచేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ మంగళవారం పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో సీఎస్‌గా విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్‌ను ఏపీ నూతన సీఎస్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ జిఓఆర్టి సంఖ్య 2209 ద్వారా డిసెంబరు 29న ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయన సీఎస్‌గా బాధ్యతలు చేపట్టారు.



1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్ 1993లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 1996 వరకు రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా మిగతా.. 2లో

## జనవరి 1.. ఒక అవగహన

జాన్యూఅరి(జనవరి) 1 నుంచి డిసెంబర్ 31 వఱకూ ఉన్న క్యాలెండర్ ఒక Civil calendar. ,~ %Solar year, Siderial year, Lunar year కాదు. దీనికి ఖగోళపరమైన ప్రాతిపదిక లేదు. Encyclopedia of Britanica ఈ నిజాన్ని స్పష్టంగా చెబుతోంది. ఈ వ్యావహారిక లేదా సామాన్య శకానికి పూర్వం (BCE) 45వ సంవత్సరం నుంచి ఈ civil calender చలామణిలో కొచ్చింది.

ఏ కారణంవల్లా అర్ధరాత్రి 12.01 కి రోజు మారదు. Solar day, Lunar day, Sidereal day ఏదీ కూడా అర్ధరాత్రి మొదలవదు. మనం అనుసరిస్తున్నది Civil day దీనికీ భౌతికమైన ప్రాతిపదిక లేదు. ప్రస్తుతం మనం అనుసరిస్తున్న రోజు, నెల, సంవత్సరాలు సౌకర్యార్థమైన వాడుక కోసం ఏర్పఱుచుకున్నవి (Convention of convenience).

రోజు అనేది సూర్యోదయంతోనే మొదలవుతుంది. ఒక పగలు, ఒక రాత్రి కలిసి ఒక రోజు అవుతుంది. అర్ధరాత్రిలో రోజు ఎలా మొదలవుతుంది? మొదలవదు.

ఒకప్పుడు ఈజిప్ట్ దేశంలో 10 రోజుల వారం ఉండేది. గ్రీక్ దేశంలో 10 నెలల సంవత్సరాన్ని పాటించేవారు. ఆ తరువాత జాన్యూఅరి, ఫెబ్రుఅరి(ఫిబ్రవరి)లను కలిపి 12 నెలల సంవత్సరం చేశారు. గ్రీక్ ప్రజలకు 'జేనస్' ఆది దేవత. మనకు వినాయకుడు లాగా. కనుక ఆ జేనస్ పేరుతో ఉన్న 11వ జాన్యూఅరి నెలను మొదటి నెలగా చేశారు.

ప్రస్తుతం 9 వ నెలగా ఉన్న సెప్టెంబర్ నెల ఒకప్పుడు 7 వ నెలగా ఉండేది. సప్త-అంబర్ 7వ ఆకాశం అన్నదాన్ని సూచిస్తోంది. అలాగే అష్ట- అంబర్- అక్టోబర్, నవ-అంబర్ - నవంబర్, దశ-అంబర్- డిసెంబర్. ఇతర నెలల పేర్లు కూడా ఇలాంటి అర్థాలతోనే ఉండేవి. కాలక్రమేణా వేర్వేఱు కారణాల



వల్ల వాటి పేర్లు మారాయి. జూలై అన్నది జూలియస్ సీసర్ పేరుతోనూ, ఆగస్ట్ నెల అగస్టస్ పేరుతోనూ మార్పు చెందాయి.

12x30R 360 రోజులు, ఇంకా 5 రోజులు కావాలి కనుక కొన్ని నెలలకు 31 రోజులు చేశారు. వీటికి ఏ ప్రాతిపదికా లేదు.

మనం అనుసరిస్తున్న ఈ గ్రెగోరియన్ కాలండర్ సౌకర్యం కోసం ఏ ఖగోళ, భౌతిక ప్రాతిపదిక లేకుండా ఏర్పఱుచుకున్నదే. దీన్ని ఎప్పటికీ ఒక Civil calendar గానే పరిగణించాలి.

365.25 రోజులు ఒక మిగతా.. 2లో



03
రేవంత్ ఏలుబడిలో రాజీవ్ గాంధీ మాటకు విలువలేదా?




04
ఖగోళ ప్రాముఖ్యత లేని "జనవరి ఫస్ట్"




04
జీఎస్టీ 'నకిలీ చెల్లింపు'లకు చెక్!




## మంత్రుల మార్పు ఆలోచన లేదు

- మంత్రి పదవి కంటే రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి గొప్ప
- మీడియాతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) బీసీల పార్టీ... బీసీల ఉన్నతికి పాటుపడిన పార్టీ ఒక్క టీడీపీయేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన ఇక్కడి పార్టీ జిల్లా కార్యాయలంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఒక బీసీగా నన్ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారని గుర్తు చేశారు. రాష్ట్ర పోలీస్ డీజీపీగా ఉన్న ద్వారకా తిరుమల రావు బీసీ అని తాజాగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి గా విజయానంద కూడా బీసీ అని తెలిపారు. కేంద్ర మంత్రి రామోహనాయుడు బీసీ అన్నారు. ఇక కాబినెట్ లో ఏభై శాతం బీసీలు మంత్రులుగా ఉన్నారని పల్లా తెలిపారు.

వైసీపీ ఐదేళ్లలో నాలుగు రీజినల్ కో ర్డినేటర్ లు వారి సామాజిక వర్గం వారినే పెట్టిందని, మంత్రులు, చివరికి డిజిపి, మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు



www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, జనవరి 2025





## గెలిచేది నేతలు..ఓడేది కార్యకర్తలే!

ఈ జాయిన్ అయ్యే నాయకులు ఏదో ఎలక్షన్స్‌కి ముందు జాయిన్ అయితే కొంచెం బాగుండేది..

మొన్న స్పీకర్ అయ్యన్న ను ఓడించటానికి సర్వశక్తులుతో పోరాడిన అడారి ఇప్పుడు జాయిన్ చేయించుకున్నారు కూటమిలో. కులం కులం అనేసి లోకేష్ ఓటమి కోసం అహర్నిశలు కష్టపడ్డ గంజి చిరంజీవి ఈ రోజు కూటమిలో జాయిన్ అయ్యారు. ఒక్కటి మాత్రం నిజం రాజకీయాలు చాలా మలినం అయిపోయాయి రోజురోజుకి...

ఆంధ్ర మొత్తం విభజనతో మోసపోతే అప్పటి కాంగ్రెస్ నాయకులూ జీవితాలు నాశనం అయిపోయాయి అనుకున్నాము. కానీ వాళ్ళు అందరు వైస్సార్సీపీలో చేరి పోయి MLA, మినిస్టర్ అయి పోయారు...కట్ చేస్తే నష్టపోయింది ప్రజలు.

గత ఐదు ఏళ్లలో వైస్సార్సీపీ చేసిన అరాచకాలకు జనం విసుగు చెంది 164 సీట్స్ లతో వన్ సైడ్ విక్టరీ ఇస్తే...ఆ అరాచకాలకు ఆద్యులు అయినా నాయకులు అందరు ఇప్పుడు చక్కగా ఏదో ఒక పార్టీ మారిపోతున్నారు...చేర్చుకునే వాళ్ళు ఉన్నంత వరకు ఈ రాజకీయ వికృత క్రీడ లో ఓడిపోయేది ప్రజలు..నమ్ముకున్న కార్యకర్తలు మాత్రమే....శబాష్ ఆంధ్రు లారా.. అంధులారా... ఎస్.. అంధులారా.. తప్పు లేదు.

**- రమేష్**

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

**విజయవాడ, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని రెండు నెలలు పాటు జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్టు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం డిసెంబర్ 31, 2024 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని ప్రకటనలో సంచాలకులు తెలిపారు.

## తెలుగు ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి..)

రైతన్నలో సంతోషాన్ని నింపాం. మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నాం. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికాం. కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోంది.'స్వర్ణాంధ్ర-2047' విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తూ అటు ప్రజా సంక్షేమాన్ని - ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరికి సహకారంతో చేసి చూపిస్తాం. మీ అందరికీ మరోసారి హ్యాపీ న్యూఇయర్@ 2025 అని పేర్కొన్నారు.

## మంత్రుల మార్పు ఆలోచన లేదు

(మొదటిపేజీ తరువాయి..)

సీఎస్, ఐఏఎస్ ల్లో కూడా రెడ్డి అనే పదం వినిపించింది.. కనిపించింది... పాలించింది... అటువంటి వైసీపీ నేతలు ఇప్పుడు అవాకులు చవాకులు పలుకుతున్నారని విమర్శించారు. చివరికి ఈ రోజు కూడా వైసీపీ రీజినల్ కో ర్డినేటర్స్ విజయసాయి పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రెడ్డిల మీదే పార్టీ నడిపిస్తున్నారని, వైసీపీ పాలనలో బీసీలకు అణగదొక్కే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అధిక శాతం బీసీల అసైన్డ్ భూములు కొట్టేశారు. కూటమి ప్రభుత్వం బీసీలకు రక్షణ చటం ప్రవేశ పెట్టిందన్నారు. ఇక, మంత్రి పదవి కంటే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పదవే గొప్పదని వ్యాఖ్యానించారు. అసమర్థత, అవినీతి, ఆరోపణలు మీద తప్ప మంత్రులు మార్పు ఆలోచన ఉండదని స్థానిక సంస్థలో నాలుగేళ్లు వరకు పదవి కాలం ఉంటుంది కనుక .. ఆ సమయం పూర్తయిన తర్వాత ఆలోచన చేస్తామన్నారు. కొండపల్లి శ్రీనివాస విషయంలో తప్పుడు ప్రచారాలను స్వయంగా మంత్రి ఖండించారు. కొత్త సంవత్సరంలో విశాఖలో ఆర్థిక ప్రగతి సాధించే రీతిలో పాలిస్తాం... చాలా మంది కూటమి లో చేరడానికి వస్తున్నారు.. మా మూడు పార్టీ లు మాట్లాడుకుని నిర్ణయాలు తీసుకుంటాయి. రాష్ట్ర కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే ఒక సువర్ణ అక్షరాలతో లిఖించేలా భారీ మెజారిటీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు అయింది. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీలు విశాఖ జిల్లా నుంచి నమోదు కావడం ఒక గొప్ప విషయం. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ గాజువాక, భీమిలి.. పెందుర్తి నియోజకవర్గాలు విశాఖ జిల్లాలోనే ఉండడం.. ఇది ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఏ స్థాయిలో మద్దతు పలికారో చాటి చెప్పే విషయమన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమర శెట్టి శ్రీనివాసరావు, లీగల్ సెల్ నాయకుడు పతివాడ గిరిధర్, టీడీపీ నాయకులు రాజమండ్రి నారాయణ, పొడుగు కుమార్, ఆరేటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 1.. ఒక అవగహన

(మొదటిపేజీ తరువాయి..)

సంవత్సరానికి అని మనం చదివిందే. కానీ నిజానికి ఒక సంవత్సరానికి 365.2422 (365.2425 కాదు) రోజులు.

వ్యావహారిక శకానికి ముందు (BCE) 45వ సంవత్సరం నుండీ ఈ గ్రెగరిఅన్ కాలండర్ వాడుకలో ఉంది. రోమన్ రిపబ్లిక్ కాలండర్ దీనికి మూలం. రోమన్ రిపబ్లిక్ కాలండర్‌లో అప్పట్లో ఒక గ్రీక్ చాంద్రమాన కాలండర్ ఆధారం అయి ఉండచ్చని The new encyclopaedia Britanica (volume%7) తెలియజేస్తోంది.

రోమన్ కాలండర్‌లో 10 నెలల సంవత్సరమే ఉండేది. మార్చ్ నెల మొదటి నెలగా ఉండేది. జాన్యుఅరి (January)ని 11వ నెలగానూ, ఫెబ్రుఅరి (February)ని 12వ నెలగానూ వ్యావహారిక శకానికి పూర్వం (BC) 650వ సంవత్సరంలో కలిపారు. వ్యావహారిక శకానికి ముందు (BCE) 45వ సంవత్సరానికి ముందు 46లో సంవత్సరానికి 445 రోజులున్నాయి.


1582లో స్కాట్‌లండ్ (Scotland)లో పోప్ గ్రెగరి XIII (Pope Gregory) ఈ కాలండర్‌ను వాడుకలోకి తీసుకు రావడం జరిగింది. అందువల్ల దీనికి గ్రెగరిఅన్ కాలండర్ అనే పేరు వచ్చింది. 1582లో అక్టోబర్ 5వ తేదిని 15గా మార్చారు. 1752లో ఇంగ్లండ్ ఈ కాలండర్‌ను తీసుకుని అనుసరించడం మొదలు పెట్టింది. 1752లో ఈ క్యాలెండర్ లో సెప్టంబర్ 3 ను సెప్టెంబర్ 14 గా మార్చి 11 రోజులను మినహాయించారు.

అంటే 1753 జాన్యూఅరి 1, 11 రోజుల ముందు వచ్చింది. అప్పటి నుంచి ఇవాళ్టి దాకా ఏ మార్పూ లేకుండా కొనసాగుతోంది. 1752, జాన్యూఅరికి 1753 జాన్యూఅరికి తేడా ఉంది. ఇది మన అధిక మాసాలలా ఖగోళ అధారిత వ్యత్యాసం కాదు. 1582 లోనూ అక్టోబర్ 4 ను 15 గా మార్చారు. నిజానికి ఒక రోజుకు ఖచ్చితంగా 24 గంటలు కాదు. తేడా ఉంటుంది. ఒక వారం రోజుల పాటు మనం సూర్యోదయ సమయాలను గమనిస్తే ఈ విషయం తెలిసిపోతుంది.

కాల గమనం మనం తయారు చేసుకున్న గడియారం కాదు. యాంత్రికంగా నడవడానికి. ఉగాదిలాగా, విషులాగా జాన్యూఅరి 1 లేదా సంవత్సరాదికి ఖగోళ, భౌతిక ప్రాతిపదికలు లేవు. అది నిజమైనఆం గ్ల సంవత్సరాది కాదు.

జాన్యూఅరి 1 మనం అలవాటుపడ్డ కాలండర్ ఆరంభం రోజు మాత్రమే.

ఒక సివిల్ సంవత్సరానికి అది ఆరంభం అంతే. జాన్యూఅరి 1 సంవత్సర ఆరంభం అనుకుంటున్న పిచ్చితనాన్ని 'చదువు'తో నయం చేసుకోవాలి. తమను తాము ఉన్నతంగా ఊహించు కుంటున్న యూరప్ దేశాలు జాన్యూఅరి 1 సంవత్సరారంభ ఉత్సవం అన్న పిచ్చితనాన్ని విడనాడాలి.



**- రోచిష్మాన్**

9444012279

## బెల్ట్ షాపులపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి..)

తీసుకున్నారు. ఇప్పటి వరకు మద్యం షాపులకు 10.5 శాతం మార్జిన్ ఇస్తున్నారు. దీని వల్ల తాము నష్టపోతున్నామని, మార్జిన్ పెంచాలని యజమానులు కోరుతున్నారు. ఈ విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించిన ప్రభుత్వం మార్జిన్ ను తెలంగాణలో ఇచ్చినట్టు ఇక్కడ కూడా 14 శాతం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు రూ. 99కి మద్యం అందుబాటులోకి తేవడం, 21 శాతం అమ్మకాలు వీటిపైనే సాగుతున్నాయని... దీని వల్ల అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదని అధికారులు వివరించారు. రాష్ట్రంలో 72 శాతం అమ్మకాలు జరిగే 20 మద్యం బ్రాండ్ల రేట్లను తెలంగాణతో పోల్చినప్పుడు ఒక్క బ్రాండ్ తప్ప 19 బ్రాండ్ల మద్యం ఎపిలోనే తక్కువ రేటు ఉందని అధికారులు వివరించారు.

ప్రతి సంవత్సరం మద్యం అమ్మకాలు పెరుగుతాయని... అయితే తక్కువ రేట్లకే మద్యం అమ్మకం వల్ల ప్రభుత్వానికి ఆశించిన స్థాయి ఆదాయం లభించడం లేదని అధికారులు తెలిపారు. అయినా సరే తక్కువ రేటుకే మద్యం అన్ని చోట్లా అందుబాటులో ఉండేలా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్రంలో బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా ఉండాలని సిఎం సూచించారు. మద్యం తయారీ, సరఫరా, సేల్స్ ను టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించి నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని సిఎం ఆదేశించారు. హెూలోగ్రామ్ ద్వారా ఎక్కడ తయారైన మద్యాన్ని ఎక్కడ అమ్ముతున్నారు అనేది కూడా తెలుసుకోవాలని స్టాక్ వివరాలను తెలుసుకుని తప్పు జరిగితే చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు.

ప్రభుత్వం ఆదాయం కోల్పోయినా పర్వాలేదని ప్రజలకు మంచి జరగాలి అని ఈ మద్యం విధానం తీసుకువచ్చామని దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇతర రాష్ట్రాల మద్యం, నకిలీ మద్యం రాకుండా చూడాల్సిన అవసరం ఉందని సిఎం ఆదేశించారు. ఈ 6 నెలల్లో బెల్ట్ షాపుల మీద 8,842 కేసులు బుక్ చేశామని 26 వేల లీటర్లు సీజ్ చేశామని అధికారులు చెప్పగా బెల్ట్ షాపుల విషయంలో



ఉపేక్షించవద్దని.... వారికి మద్యం అమ్మిన షాపుల పైనా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

మద్యం అక్రమ తయారీని అరికట్టేందుకు, బెల్ట్ షాపులు నియంత్రణకు, మద్యం వల్ల కలిగే అనర్థాలను వివరించేందుకు నవోదయం 2.0 పేరుతో జనవరి నుంచి ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నట్టు అధికారులు తెలిపారు. అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి చర్యల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టనన్నట్లు అధికారులు తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన సమీక్షకు మంత్రి కొల్లు రవీంద్ర, ఆబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన విజయానంద్

(మొదటిపేజీ తరువాయి..)

పనిచేశారు. 1996 నుండి గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. 1998 నుండి 2007 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి, శ్రీకాకుళం, నల్గొండ జిల్లాలకు జాయింట్ కలెక్టర్‌గా పనిచేశాడు. 2007 నుండి 2008 వరకు ప్రణాళిక, కార్యక్రమాల అమలు రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు.

2008 నుండి 2009 ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. అదే విధంగా 2016 నుండి 2019 వరకు ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్‌గా, ఏపీ ట్రాన్స్‌కో సిఎండిగా ద్వంద్వ పాత్రలను నిర్వహించారు. 2019 నుండి 2021 వరకు రాష్ట్రంలోని కీలకమైన ఎన్నికల ప్రక్రియలను పర్యవేక్షిస్తూ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ఎక్స్-అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేశారు. 2023 నుండి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ పని చేస్తున్నారు. అంతేగాక ఇదే సమయంలో ఎపిపిసిసి, ఎపిఎస్పిసిఎల్, ఎన్ఆర్ఇడిక్యాప్, ఎపిఎస్ఇసిఎం ల చైర్మన్ గా కూడా అదనపు బాధ్యతలను కూడా నిర్వహించారు. అంతేగాక 2023-24 సంవత్సరానికి సదరన్ రీజనల్ పవర్ కమిటీ చైర్‌పర్సన్‌గా కూడా విజయానంద్ పనిచేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన మార్గదర్శకత్వం లో విజయానంద్ ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024ను రూపొందించి నోటిఫై చేయడంలో విజయానంద్ కీలకపాత్ర పోషించారు. ఈ విధానం ద్వారా రాష్ట్రాన్ని 160 గిగా వాట్లకు పైగా జోడించడం ద్వారా గ్లోబల్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. పునరుత్పాదక శక్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రతిష్టాత్మక విధానం సుమారుగా రూ. 10,00,000 కోట్లు పెట్టుబడులను రాబట్టడం తోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 750,000 ఉద్యోగాలను సృష్టిస్తుంది. సౌర, పవన, హైబ్రిడ్ వనరులు, గ్రీన్ హైడ్రోజన్‌పై దృష్టి సారించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ స్వీయ-ఆర్థిక స్వావలంబన సాధించడానికి, భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు గణనీయంగా దోహదపడుతుంది.

విద్యుత్ రంగంలో విజయానంద్ నైపుణ్యం దాదాపు 14 ఏళ్ళుగా విస్తరించి ఉంది. ఇది వినూత్న నాయకత్వం, వ్యూహాత్మక ప్రణాళికతో ఉంటుంది. ఆయన నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ఇంధన మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలను



గణనీయంగా పెంచారు. అంతకు ముందు సీఎస్ గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న కె.విజయానంద్ కు పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా నూతన సీఎస్ విజయానంద్ సీఎస్ గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ కు పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి.సాయి ప్రసాద్, ఎం.టి.కృష్ణబాబు, టీటీడీ ఈవో శ్యామల రావు, జీఏడి కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, ముఖ్య కార్యదర్శులు కాంతిలాల్ దండే, జయలక్ష్మి, కుమార్ విశ్వజిత్, పలువురు కార్యదర్శులు, పలువురు శాఖాధిపతులు, సచివాలయ అధికారులు, ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిఎస్‌కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## 2024 ఇన్‌స్పైరింగ్ సంవత్సరం!

(మొదటిపేజీ తరువాయి..)

మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా. రాబోయే రోజుల్లో కూడా దశదిశ నిర్దేశించుకుని ముందుకెళ్దాం. సభ్యత్వాల నమోదులో కార్యకర్తలు, నాయకులు చూపిన చొరవ స్ఫూర్తిదాయకం. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు మన పార్టీకి ఉన్నారు. అక్టోబర్ 26న ప్రారంభించిన సభ్యత్వాలు నేటికి 93 లక్షలు దాటాయి. అందుకు మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఎప్పుడూ చరిత్రలో లేని విధంగా సభ్యత్వాలు నమోదవుతున్నాయి. ఈ ఉత్సాహం చూస్తే సభ్యత్వాల సంఖ్య కోటి దాటే అవకాశం ఉంది. టెక్నాలజీ ఉపయోగించి ఇన్ని సభ్యత్వాలు నమోదు చేయగలిగాం. రూ.100 సభ్యత్వంతో రూ.5లక్షల బీమా అందించబోతున్నాం. గ్రామాల్లోనూ పోటీ పడి సభ్యత్వాలు తీసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా పెద్ద ఎత్తున సభ్యత్వాలు నమోదవుతున్నాయి. కష్టపడ్డ కార్యకర్తలను నేరుగా గుర్తించేందుకు ఈ సారి కొత్తగా రిఫరల్ విధానం తీసుకొచ్చాం. గత ఐదేళ్లలో రూ.135 కోట్లను కార్యకర్తల సంక్షేమ నిధికి ఖర్చు పెట్టాం. పాలకొల్లు, ఆత్మకూరు, నెల్లూరు సిటీ, కుప్పం, రాజంపేట, ఉండి, కళ్యాణదుర్గం, గురజాల, వినుకొండ, మంగళగిరి నియోజకవర్గాలు మొదటి 10 స్థానాల్లో ఉన్నాయి. శాశ్వత సభ్యత్వాల్లో మంగళగిరి(112), ఆత్మకూరు(85), జీడీ నెల్లూరు(61), పెదకూరపాడు(50), తణుకు(44), ఉండి (36) నియోజకవర్గాలు టాప్‌లో ఉన్నాయి.

ఈ సభ్యత్వ నమోదు నేటితో ముగించాల్సి ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌ల విజ్ఞప్తి మేరకు మరో 15 రోజుల సమయాన్ని పెంచుతున్నాం. మహానాడులోపు అన్ని కమిటీల నియామకాలు పూర్తి చేస్తాం. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, అనుబంధ సంఘాల పదవులన్నీ పార్టీ కోసం కష్టపడ్డవారికే కేటాయిస్తాం. క్షేత్ర స్థాయిల్లో పని చేసిన వారికి పార్టీ పదవులు ఇస్తాం. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోవు. గత ఐదేళ్లు కార్యకర్తలను కాపాడుకోవడానికి పని చేశా...ఇప్పుడు గుర్తించడానికి పనిచేస్తా. ఆరు నెలల పాలనలో అనేక కార్యక్రమాలు మలు చేశాం.

గోదావరి నీటిని బనకచర్లకు తీసుకెళ్లి తెలుగుతల్లికి జల హారతి ఇస్తాం. ఇది పూర్తయితే రాష్ట్రంలో కరువు ఉండదు. గేమ్ ఛేంజర్ అవుతుంది. రాష్ట్రానికి ఇప్పటికే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి...తద్వారా 4 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 2029 ఎన్నికలకు మనం ఇప్పటి నుంచే పని చేయాలి. ప్రజల అభిప్రాయాలను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటున్నాం. పెన్షన్లు కూడా ఇంటికెళ్లి ఇస్తున్నారా లేదా అన్నది జియోట్యాగింగ్ ద్వారా తెలుసు కుంటున్నాం. వాట్సాప్ గవర్నెన్స్ ను కూడా తీసుకురాబోతున్నాం. దౌర్జన్యాలు, దుర్మార్గాలు ఎదుర్కొని అధికారంలోకి వచ్చాం.

ఎవరూ అజాగ్రత్తతో ఉండొద్దు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి.

ముఖ్యమంత్రిగా ఒకపక్క పాలన సాగిస్తూనే మరోవైపు కార్యకర్తలకు సమయం కేటాయిస్తున్నా. కార్యకర్తలను నాయకులు కలుపుకొని వెళ్లాలి. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు. ఎడాపెడా అప్పులు చేశారు. గత ఐదేళ్లు నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిన పెట్టడం వల్ల ప్రజల్లో మరింత నమ్మకం వచ్చింది. గత ప్రభుత్వం మోసపూరిత హామీలిచ్చి ప్రజల్ని మోసం చేసింది. మద్య నిషేదం, సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీలు తామెప్పుడు ఇచ్చామని బుకాయించారు. రైతు భరోసా, చేయూత పథకాల్లోనూ రైతులు, మహిళలను మోసం చేశారు. సూపర్-6 హామీలను తప్పకుండా నెరవేర్చుతాం. అభివృద్ధి చేసి ఆదాయాన్ని పెంచుతాం. పెంచిన ఆదాయాన్ని పేదలకు ఖర్చు చేస్తాం.

సోషల్ రీ ఇంజనీరింగ్ విధానానికి కట్టుబడి ఉన్నాం. కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లు పెన్షన్‌కు ఖర్చు చేస్తోంది. 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. ఇంత పెద్దమొత్తంలో పెన్షన్లు ఇవ్వడం ఏ రాష్ట్రంలోనూ లేదు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, జనవరి 2025

# రేవంత్ ఏలుబడిలో రాజీవ్ గాంధీ మాటకు విలువలేదా?

- రాజీవ్ గాంధీ బతికుంటే రేవంత్ రెడ్డి పాలనను చూసి కన్నీరుమున్నీరు అయ్యేవారు
- రూ.41వేల కోట్లతో రుణమాఫీ అని చెప్పి రూ.22వేల కోట్లతో చేశారు
- సినీ ఇండ్రస్టీతో బేరం కుదుర్చుకున్నరు
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని మరో సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. ప్రజలు గంపెడాశలతో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి మోసపోయామని భావిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఇది ప్రభుత్వమేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. 75 వ రాజ్యాంగ సవరణలో పార్లమెంటుకు ఎంత అధికారం ఉంటదో గ్రామపంచాయతీకి కూడా అంతే అధికారం ఉంటదని రాజీవ్ గాంధీ చెప్పారు. కానీ, కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణలో రాజీవ్ గాంధీ మాటకు విలువలేకుండా పోయింది. రాజీవ్ గాంధీ బతికుంటే రేవంత్ రెడ్డి పాలనను చూసి కన్నీరుమున్నీరు అయ్యేవారు.

రాష్ట్రాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవికాలం ముగిసినా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం లేదు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లను పెట్టి పాలన చేస్తున్నారు. కార్యదర్శులు వాళ్ల సొంత డబ్బులతో గ్రామాల్లో చిన్నచిన్న పనులు చేయిస్తున్నారు. గ్రామాల్లో ఎక్కడా చూసినా కూడా చెట్లు ఎండిపోతున్నాయి. మురికి కాలువల నుండి మురుగు వాసన, దోమలతో ప్రజలు అనారోగ్యానికి గురైతున్నారు.

ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో చూస్తే ఏవిధంగా ఉందో కనబడుతలేదా..? బిల్లులు రాక మాజీ సర్పంచులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రామపంచాయతీలకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామన్నరు. ప్రజల బాగోగులు చూసే ఖాళీలు చాలా ఉన్నాయి. వాటినెందుకు భర్తీ చేస్తలేరు.?

సంక్రాంతి లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. సంక్రాంతికి ఇంకా 13రోజులే ఉంది. ఇప్పటివరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అతీగతీ లేదు. ఒకవేళ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాఆగ్రహానికి రేవంత్ రెడ్డి గురైతడని భయపడుతున్నడు. ప్రజాసమస్యలను ప్రక్కదోవ పట్టించడానికి రేవంత్ రెడ్డి రోజుకోఆట ఆడుతున్నాడు. అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలో లక్షల కోట్ల అవినీతి జరిగింది....అధికారంలోకి వచ్చాక అవినీతి సొమ్మును కక్కిస్తా అని చెప్పాడు. ఇప్పటివరకు జరిగిందేమీ లేదు. రూ. 41వేల కోట్లతో రుణమాఫీ అని చెప్పి రూ. 22వేల కోట్లతో చేశారు. జనగామ జిల్లా నిడిగొండ గ్రామంలోని పరపతి సంఘం కోఆపరేటివ్ సొసైటీలో అర్హులైన 300మంది రైతులకు రుణమాఫీ జరగలేదు.

ఎందుకు జరగలేదని ఆరా తీస్తే ఒక్కొక్క ఆధార్ కార్డుతో నలుగురు రైతులకు లింక్ పెట్టి అధికారులు అవినీతి చేశారు. రైతులంతా కలెక్టర్ కి అప్లికేషన్ ఇచ్చినా ఇప్పటివరకు వారికి న్యాయం జరగలేదు. పరపతి సంఘం సొసైటీలలో కాంగ్రెస్ పార్టీ నాయకులే అవినీతి చేస్తున్నారు. సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామన్నరు. మొదటి దఫా, రెండవ దఫాతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ. 26వేల కోట్లు బాకీ ఉంది.

ఎన్నికల ముందు ఓఆర్ఆర్ క్రాంటాక్టు రద్దు చేస్తామని చెప్పిండ్రు.. అధికారంలోకి వచ్చాక క్రాంటాక్టర్ తో బేరం కుదుర్చుకొని రద్దు చేయలేదు. హైడ్రా పేరుతో అతలాకుతలం చేసి బడా క్రాంటాక్టర్లను బెదిరించి గజానికి రూ. 55 కమీషన్లు తీసుకొని కమీషన్ల ప్రభుత్వంగా పేరు మార్చిండ్రు. హైడ్రా పేరుతో ఒక్క చెరువుకైనా హద్దులు వేసిన్రా? సినిమా హీరో మీద అటాక్ చేసిన్రు. సినీ ఇండ్రస్టీతో బేరం కుదుర్చుకున్నరు. పదవి కాపాడుకోవడం కోసం పార్టీ హైకమాండ్ కు కప్పం కట్టాలి కాబట్టి.... రేవంత్ రెడ్డి బేరాలు కుదుర్చుకొని బేరాల సంస్కృతికి తెరలేపిండ్రు.

ఎమ్మెల్సీ కవిత బీసీల గురించి గొప్పగా మాట్లాడుతున్నరు. బీసీలకు జరుగుతున్న అన్యాయం మీద దీక్షలు చేస్తానని చెప్పిండ్రు. మరి, బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు ఎంత ప్రాధాన్యత ఉందో కవిత చెప్పాలి. దళిత ముఖ్యమంత్రిని చేస్తామన్నరు చేయలే. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు బీసీల రిజర్వేషన్లను మైనారిటీలకు కలిపితే దాన్నే కొనసాగించిండ్రు.

ఎన్టీరామారావు బీసీలకు 33శాతం రిజర్వేషన్లను పెడితే బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని కుదించింది. ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి గప్పాలు కొట్టిండు. పార్లమెంటు పరిధిలో రెండు ఎమ్మెల్యే సీట్లను బీసీలకు కేటాయిస్తమని చెప్పి ఇవ్వలే. నామినేటెడ్ పోస్టులను బీసీలకే ఎక్కవ ఇస్తమని చెప్పి 56 పోస్టులల్లో 11పోస్టులే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిండ్రు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల ముందు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని డ్రామా ఆడుతున్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయకుండా దగా చేసిన్రు. పీవీ నరసింహారావు ని అవమానపరచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...ఇప్పుడు వారి మీద ప్రేమ చూపుతున్నారు. మన్మోహన్ సింగ్ చనిపోతే ప్రధాని నరేంద్రమోదీ గారు కేబినేట్ తో చర్చలు జరిపి.. వారి కుటుంబంతో మాట్లాడి దహన సంస్కారాలు నిర్వహించారు. దానిని కూడా రాజకీయాలు చేస్తున్న నీచమైన సంస్కృతి కాంగ్రెస్ పార్టీది. సంతాప దినాలు ప్రకటిస్తే క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల కోసం రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లడం వారి నాయకుడి పట్ల ఉన్న ప్రేమ, అభిమానం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు, చేస్తున్న అవినీతిని ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే కొత్త సంవత్సరంలోనైనా ప్రజల గురించి ఆలోచన చేసి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని సలహా ఇస్తున్నాం. లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు.

భారతీయ జనతా పార్టీ తరఫున ప్రజల పక్షాన కొట్లాడుతాం. వచ్చే సంవత్సరం మొత్తం ఆరు గ్యారంటీలు, ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమాలకు శ్రీకారం చుడతాం. ప్రజలకు న్యాయం జరిగేవరకు కొట్లాడుతం. ఈ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు వెంకట్ రెడ్డి , రాణి రుద్రమ , బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు.

# నోరు మెదపని తెలుగు హిందువులు గొప్పోళ్ళు

- ఆంధ్రప్రదేశ్‌లో గుడి-వ్యాపారం బాగుంది

శ్రీశైలంలో ఒకప్పుడు శివ లింగాన్ని తాకి, అభిషేకం చేయాలి అంటే ఫ్రీ. ఇది నేను చూసాను.

ఆ తర్వాత 100 రూపాయలు పెట్టారు. ఇదీ చూసాను.

ఆ తర్వాత కాంగ్రెస్ మహానుభావులు 1116 చేశారు.

ఇక ఇప్పుడు 5000 చేశారు.

అయినా హిందువులు 5000 ఇచ్చి, గర్భాలయంలో అభిషేకం చేయిస్తారు తప్ప, "పేద వాడికి ఈ దేవుడు



అందుబాటులో ఉండడా ?" అని ప్రశ్న వేయరు.

ఆంధ్రప్రదేశ్ లో గుడి-వ్యాపారం బాగుంది. ప్రభుత్వమే ఈ వ్యాపారం చేస్తుంది.

శ్రీశైలంలో దేవాలయానికి మొదటగా దిక్కు ఉన్నది అక్కడి చెంచులు, ఆటవికులు. వారినైనా ఫ్రీగా గర్భాలయం లోకి రానిస్తారా లేదా ? ఆలయాన్ని విస్తరించి, అద్భుతంగా తీర్చిదిద్దిన రెడ్డి రాజులకు కూడా పాపం తెలివి లేదు...ఉంటే, ఇలా 5000 Rs టిక్కెట్ పెడతారని తెలిసుంటే...గుడిని డెవలప్ చేసేవారు కాదేమో.

ఈ విషయంలో మన ప్రభుత్వానికి జేజేలు చెప్పాల్సిందే!

ఏ పార్టీ వారున్నా, ఉత్తరప్రదేశ్ ను పాలించిన పార్టీలకు తెలివి లేదు. ఎందుకంటే... కాశీలో ఇప్పటికీ ఫ్రీగా శివలింగానికి...



భక్తులే గంగ నీరు తెచ్చి అభిషేకం చెయొచ్చు. మన పెబుత్వాలను అక్కడ వేస్తే నాసామిరంగా... దెబ్బకు గుడి అంటే పారిపోయేలా చేస్తారు.

గ్రామాలలో గుళ్లలో దేవుడికి దీపం పెట్టే పూజారులు డబ్బులేక అవస్థలు పడుతుంటారు. ఏ మహానుభావుడో ఓ 500 ఇస్తే చాలు, వారం హాయిగా బతకొచ్చని వెర్రి చూపూలు చూస్తుంటాడు. రారు, ఇవ్వరు. గ్రామాల్లోని పురాతన గుళ్ళు శిథిలం అవుతుంటాయి. డబ్బురాని , సెంటిమెంట్ వర్క-ఔట్ అవని గుళ్లను ప్రభుత్వాలు లైట్ తీసుకుంటాయి. తమ ఆధీనంలోని గుళ్లలో టికెట్లతో, హుండీలతో భక్తులను పిండుతాయి. కోట్లు, కోట్లు డబ్బు దండుకుని... ఏనాడు ఫ్రీగా ఒక భగవద్గీత పుస్తకం కూడా భక్తులకు పంచిపెట్టవు.

ఎంతైనా... నోరు మెదపని తెలుగు హిందువులు గొప్పోళ్ళ కదూ. తప్పులు చూపిస్తే... నువ్వు ఫలానా పార్టీ అంటారు... ఫలానా కులం అంటారు....

# ఏపీలో ఒక రోజు ముందుగానే... 'పింఛన్ల' పండగ!

- ఉబ్బితబ్బిబ్బవుతున్న లబ్ధిదారులు

అమరావతి, మహానాడు: ఏపీలో ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీని ప్రభుత్వం చేపట్టడడంతో లబ్ధిదారులు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. రాష్ట్రంలో మంగళవారం ఉదయం నుంచి శరవేగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. 63,77,943 మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కోసం రూ. 2717 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఆంగ్ల కొత్త సంవత్సరం నేపథ్యంలో 31వ తేదీనే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం భుజాన వేసుకుంది. జనవరి 1కి ముందే పేదల ఇళ్లల్లో పింఛను డబ్బు ఉండాలని ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమం నిర్వహించింది. ఉదయం 10 గంటలకు సమయానికి 53,22,406 మందికి రూ. 2256 కోట్లు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. లబ్ధిదారుల ఇళ్లను జీయో ట్యాగింగ్ చేసి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించారు. ఇళ్ల వద్దే పింఛన్లు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని జీయో ట్యాగింగ్ ద్వారా అధికారులు తెలుసుకున్నారు.

ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో జీయో ట్యాగింగ్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

# అయోధ్య అక్షింతల పర్వం.. సుమధుర ఘట్టం

అయోధ్య శ్రీరాముడి అక్షింతలు అద్భుతం. అక్షింతలు పంపిణీ కార్యక్రమం ఓ విప్లవం. క్షతం కానివి అంటే నాశనం కానివి అక్షింతలు అని అందరికీ తెలుసు. అక్షింతలు శుభానికి సూచికలు. హిందువులందరినీ ఏకం చేసిన రాముల వారి అక్షింతల గురించి తలుచుకుంటేనే మదిలో తెలియని గర్వం కలుగుతుంది.

అయోధ్య శ్రీ రామచంద్రుడి భవ్య దివ్య నవ్య రామమందిర నిర్మాణంలో ప్రతి పౌరుడుని పాల్గొనేలా చేయాలనే ఒక గొప్ప సంకల్పంతో అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఓ బృహత్తర కార్యక్రమం చేపట్టి అద్భుత విజయం సాధించింది. ప్రతి హిందువులో స్వాభిమానం రగిలించింది. 2024 జనవరి ఒకటో తారీకు నుంచి 15వ తారీకు వరకు అద్భుత కార్యక్రమాలు చేపట్టి చరిత్రలో నిలిపింది.

న భూతో న భవిష్యత్ అనే రీతిలో అయోధ్య అక్షింతల కార్యక్రమం చరిత్ర సృష్టించింది.

అయోధ్య శ్రీ రాముడి పాదాల చెంత పవిత్ర పూజలు చేసుకున్న అక్షింతలను ప్రపంచవ్యాప్తంగా వందలాది దేశాలలో పంపిణీ చేశారు. ప్రతి హిందువును, ప్రతి పౌరుడు ని తట్టి లేపిన మహా యజ్ఞం అది.

చూస్తుండగానే అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అక్షింతలు పంపిణీ చేసి ఏడాది పూర్తి అవుతున్న సందర్భం తలుచుకుంటే అపురూపమైన అనుభూతి కలిగిస్తోంది.. మదిని పులకింపచేస్తోంది. చిన్నా పెద్ద.. పేద ధనిక.. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని అయోధ్య శ్రీ రామ జన్మభూమి ప్రాణప్రతిష్టకు ఆహ్వానం పలికిన కార్యక్రమము అది. ఆకాశమంత పందిరి వేసి భూమండలమంతా పండగ చేసిన శుభ సందర్భంగా ఏ నోట విన్నా ..ఈటీవీ చూసినా..ఏ పత్రిక చదివినా.. ఏ ఒక్కరిని కదిలించినా అయోధ్య అక్షింతలు.. అయోధ్య అక్షింతలు.! ఇదే మాట.. ఇదే ముచ్చట..!

ప్రతి పౌరుడు ని కదిలించిన యజ్ఞం అది. స్వయంగా శ్రీరామచంద్రుడే తమకు ఆహ్వానం పంపాడు అనేలా ప్రతి ఒక్కరిని భక్తిపారవశంలో ముంచేసింది. భక్తి శ్రద్ధలతో అక్షంతలను ఆనందంగా అందుకున్న విశేష పర్వం అద్భుతం.. మహాద్భుతం. అత్యంత సంపన్నులు నివాసముండే గేటెడ్ కమ్యూనిటీలు మొదలుకొని, అత్యంత పేదల నివసించే గుడిసెల వరకు అక్షింతలను అదే భావనతో, అదే స్వాభిమానంతో అందించిన ఘనత కరసేవకులది. మదిలో రాముడిని తలుచుకుంటూ మురిపెంగా సాగిన మహా అద్భుత కార్యము అది.

ఇంటింటికి కరపత్రము, అక్షింతలు అందజేసి, ప్రతి ఇంటిలో పండుగ వాతావరణం సృష్టించిన అపురూప ఘట్టం అది. సమయం సరిపోక కొంతమందికి అక్షింతలు అందకపోతే .."మా కాలనీకి, మాగేటెడ్ కమ్యూనిటీకి, మా ఇంటికి అక్షింతలు రాలేదు.. వచ్చి అందివ్వండి "అంటూ స్వయంగా భక్తులు ఫోన్లు చేసి అక్షింతలు అందుకున్న తీరు ఎంత చెప్పినా తక్కువే. ఈ కార్యక్రమం ఓ చరిత్ర. ఒక విప్లవం. సువర్ణాక్షరాలతో లిఖించదగిన మహా కార్యం.

గొప్ప హిస్టరీ. భక్తులకు భేదాలు ఉండవని, పేద, ధనిక, నిమ్న అగ్ర, జాతి, రీతి ఏదీ లేకుండా అందరినీ సమానంగా.. అందరికీ ఒకే తరహా అక్షింతలు అందజేసి రాముడి కార్యంలో పాలుపంచుకునేలా చేసిన ఘనత శ్రీ రామచంద్ర శ్రీరామ జన్మభూమి తీర్థయాత్ర ట్రస్ట్ నిర్వాహకులదే. మనం నివాస ముండే ప్రతి గుడిలో అక్షింతల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లు, అందజేసి ప్రతి భక్తుడిని, ప్రతి మహిళను, పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు ఆబాల గోపాలం ఆనందంగా రామయ్య తండ్రి అక్షింతల కార్యక్రమంలో అలుపు సొలుపు లేకుండా పాల్గొన్న తీరు చరిత్ర.

అయోధ్య రామ జన్మభూమి లో పవిత్ర పూజలు చేసి అక్కడి నుంచి వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాలు, ఖండాలు దాటి అయోధ్య అక్షింతలు ప్రపంచవ్యాప్తంగా ప్రతి గడపకు చేరాయి. అక్షింతలు వచ్చిన సందర్భంలో విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్ ల నుంచి పండుగ వాతావరణం తలపించింది. నృత్యాలు చేస్తూ.. కోలాటాలు ఆడుతూ.. రామ భక్తులు చేసిన కోలాహలం అంతా ఇంతా కాదు.

పార్టీలు, కులమతాలు, రాజకీయ భేదాలు పక్కన పెట్టి అక్షింతలు తలపై పెట్టుకుని మురిసిపోయిన మధుర క్షణాలు చిరస్మరణీయం. ఎన్నటికీ తరగని ఆనందం. దేశంలోని ప్రతి పల్లె, ప్రతి ఇల్లు కు అక్షంతలు చేర్చాలనే సంకల్పంతో కర సేవకులు ఆయా దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించి పవిత్రమైన అక్షింతలను వృద్ధి చేశారు. ఆలయాలు, మఠాలు, మందిరాల కేంద్రంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలతో స్థానికంగా వృద్ధి చేసుకొని ప్రతి ఇంటికి అక్షింతలను అందజేశారు.

ఎవరికి వారే అందమైన ప్యాకెట్లతో అక్షింతలు అందజేసి అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. దీంతో ప్రజలంతా స్వయంగా శ్రీరామచంద్రుడే తన మందిర ప్రాణప్రతిష్టకు ఆహ్వానం పలికినట్లు తరించిపోయారు. ఇంటికి అక్షింతలు తీసుకువచ్చిన కర సేవకులకు మంగళ హారతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. కొన్ని ప్రదేశాలలో భాజా భజంత్రీలతో అక్షింతలను ఊరేగించారు. మరి కొన్ని ప్రదేశాలలో ప్రతి ఇంటి నుంచి ఒకరు కదిలి వచ్చి మన ఊరికి అక్షింతలు వస్తున్నాయి అనడంతో ఊరు ఊరంతా వెళ్లి ఎదురు వెళ్లి అక్షింతలను




మురిపెంగా అందుకొని ఊరేగింపుగా ఆయా దేవాలయాలకు చేర్చుకున్నారు.

భజనలు చేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి, బొట్టు పెట్టి మరి అక్షింతలు అందజేశారు. పుర ప్రముఖులు, స్వామీజీలు, సాధువులు , అనేక హిందూ సంఘాలు, అయ్యప్ప ,శివ స్వామి, వెంకటేశ్వర స్వామి వంటి మాల ధారణ చేసే భక్తులు , యువజన సంఘాలు ,భజన సంఘాలు, భజన మండలిలు, మహిళా సంఘాలు.. ఒకరేమిటి అందరూ ఆప్యాయంగా ఈ అక్షింతల కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. భక్తి లో మునిగితేలారు.

రాజకీయ, క్రీడా ,చలనచిత్ర, మీడియా, పారిశ్రామిక ,ఉద్యోగ, కార్మిక, ధార్మిక రంగాలు.. ఇలా ఏది వదలకుండా అన్ని వర్గాల ప్రముఖులను, ప్రజలను కలిసి అక్షింతలు అందజేయడం మహా అద్భుతమైన ఘట్టం. రాష్ట్రపతి నుంచి మొదలుకొని, గ్రామాలు, తండాలు, పల్లె సీమ, గిరిజన ప్రజలతో పాటు కొండ కోనల్లో నివసించే చిట్టచివరి పౌరుడి వరకు ఎవరిని వదలకుండా అందరిని అయోధ్య రాముల వారి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానిస్తూ అక్షింతలు అందజేశారు. రామభక్తులు ఎంతటి భక్తితో అక్షింతలు అందజేశారో .. అంతకు రెట్టింపు స్థాయిలో ఆయా ప్రజలు అక్షింతలను అందుకోవడం విశేషం.

పవిత్రతకు భక్తికి ప్రసిద్ధిగా నిలిచిన అక్షింతలు ఒక సందర్భంలో రాజకీయ ప్రకంపనలు రేపాయి. ముఖ్యంగా తెలంగాణలో రాజకీయాన్ని వేడెక్కించాయి. అప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కేటీఆర్ తోపాటు చిన్నాచితక నేతలు అక్షితలపై అవాకులు చవాకులు పేలారు. "అవి అక్షింతలు కాదు కంట్రోల్ బియ్యం" అని ఒకరు.. "దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్నారు. శ్రీ, అక్షింతలను అడ్డం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు" అని రేవంత్ రెడ్డి.."పసుపు బియ్యం తీసుకురావాలి. కలపాలి. పంచాలి. ఓట్లు అడగాలి." అంటూ కేసిఆర్.. ఇలా ఒకరిని మించి ఒకరు పోటీపడి అక్షింతలపై విమర్శలు గుప్పించారు. తమ హిందూ వ్యతిరేకతను ప్రదర్శించి ఓట్ల రాజకీయంలో పోటీపడి రాముడిని, రాముడి అక్షంతలను అవమానపాలు చేసే విధంగా గత లోక్ సభ ఎన్నికల ప్రచారం సాగింది.

మొత్తంగా హిందుత్వం అంటే గిట్టని వారు, అయోధ్య రాముడిని అసహ్యించుకునే వారి నిజస్వరూపం గత ఎన్నికల ప్రచారంలో బయటపడింది. ఏకంగా ప్రతి సభలో అయోధ్య అక్షింతలను రాజకీయాలతో ముడిపెట్టి ప్రసంగాలు చేయడాన్ని తెలంగాణ ప్రజలు అసహ్యించుకున్నారు. చివరకు రాముడి అనుగ్రహం వారికి లభించలేక ఒక పార్టీ పార్లమెంటులో కాలు పెట్టలేకపోయింది. అప్పుడే ముఖ్యమంత్రి పీఠం అధిష్టించిన కాంగ్రెస్ పార్టీ మంచి కాక మీద ఉండటంతో రాష్ట్రమంతా గెలుస్తామని బీరాలు పలికింది. తీరా బొటాబొటి సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

ఏది ఏమైనా అయోధ్య అక్షింతలు అనేవి ఒక చరిత్ర. సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యం. ఈ కార్యములో పాల్గొన్న ప్రతి కరసేవకుడు, ప్రతి స్వయంసేవకుడు, ప్రతి రామభక్తుడి జన్మ ధన్యమైంది. చిరస్థాయిగా ప్రతి ఏడాది మురిపెంగా , అపురూపంగా ఆ అద్భుత కార్యక్రమం గురించి కథలు కథలుగా చెప్పుకొని సంతోషించవలసిన ఈ కార్యక్రమానికి ఏడాది పూర్తి కావడం ఆనందదాయకం.

రాముడి అనుగ్రహం ప్రతి భారతీయుడికి , ప్రతి పౌరుడికి ఉండాలి. ఇంకా అయోధ్య రాముడి దర్శన భాగ్యం కలగని వారు వీలు చూసుకుని రాముడి దర్శించి ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నాము.

*(అక్షింతలు పంపిణీ చేసి ఏడాది గడిచిన సందర్భంగా )*

జైశ్రీరామ్

- పగుడాకుల బాలస్వామి
ప్రచార ప్రముక్
విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్రం
9912975753
9182674010

4
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, జనవరి 2025

# అమరావతి ఉద్యమంలో ఏ ఒక్క రైతు తలదించలేదు

◆ మంత్రి కొండపల్లి సంఘటనపై బాలకోటయ్య వ్యాఖ్య



అమరావతి: ప్రజా రాజధాని అమరావతి ఉద్యమంలో ఏ ఒక్క రైతు కానీ, రైతు మహిళ కానీ, బహుజన ఉద్యమ కారులు కానీ, వైసీపీ నాయకులకు, నాటి మంత్రులకు తలవంచలేదని, ఎదిరించి పోరాడతామని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య వ్యాఖ్యానించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ కాళ్ళు పట్టుకున్నారన్న వార్తల నేపథ్యంలో.. 1631 రోజుల రాజధాని ఉద్యమంలో రైతులు కానీ, ఉద్యమ నాయకులు కానీ వెన్నెముకతో పోరాడారే కానీ, వెన్ను వంచి సలాం చేయలేదని చెప్పారు.

2024 ఎన్నికల కురుక్షేత్రంలో పాండవులు గెలిచారను కున్నాం కానీ, ఉత్తర కుమారులు కూడా వారిలో ఉన్నారని అను కోలేదని చెప్పారు. ఇటీవల నూజివీడు సంఘటనలోనూ మాజీ మంత్రి జోగి రమేష్ తో కలిసి తెలుగు దేశం పార్టీ నాయకులు ఊరేగింపు నిర్వహించటం కూడా బాధాకరం అన్నారు . కనీసం తెలుగు దేశం పార్టీ క్రమశిక్షణా సంఘం నోటీసులు కూడా ఇవ్వకపోవటాన్ని తెలుగు దేశం పార్టీ శ్రేణులే జీర్ణించుకోలేక పోతున్నారన్నారు.

ఇప్పటికే వైసీపీ నుంచి నాయకులు బారులు తీరి కూటమి లోని మూడు పార్టీల వైపు రావటాన్ని ఏదో ఘన విజయంగా చెప్పుకోవటం కూడా అవకాశవాద రాజకీయాలుగానే భావిస్తు న్నారని, దీనిని సరిదిద్దు కోవాల్సిన అవసరం చాలా ఉందని చెప్పారు. ప్రజలు ఆశించింది చేరికలు, వలసలు కావని ఐదేళ్ళ విధ్వంసంపై ప్రక్షాళన పాలన అని చెప్పారు.

ప్రజలకు షార్ట్ మెమరీ ఉంటుందని, వారు వీటిని గుర్తు పెట్టుకోరు అని భావిస్తే, అవివేకం అవుతోందని తెలిపారు. వైసీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఎదురు వెళ్ళటం అంటే రైలు బండికి ఎదురెళ్ళటమే అని,అలా ఎదురెళ్ళి రాజధాని ఉద్యమంలో గెలిచామని బాలకోటయ్య గుర్తు చేశారు.

# 7లక్షల మందితో హైందవ శంఖారావ సభ

గన్నవరం, మహానాడు: ఏపీలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి అయిదోతేదీన కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి వద్ద జరగనున్న రాష్ట్రస్థాయి హైందవ శంఖారావం సభ కోసం శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు పరిషత్ రాష్ట్ర ప్రతినిధి దుర్గాప్రసాద్ తెలిపారు. ఎన్నడూ చూడని విధంగా విజయవాడకు సమీపంలో సుమారు ఏడు లక్షల మందితో హైందవ శంఖారావం సభ జరగనుందని దిలీప్ పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామాల్లో పరిషత్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించామన్నారు.



# జీఎస్టీ 'నకిలీ చెల్లింపు'లకు చెక్!

◆ నేటి నుండి బయోమెట్రిక్ ఫేస్ అథెంటికేషన్ అమలు

◆ ఏపీ వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమీషనర్ బాబు వెల్లడి

గుంటూరు, మహానాడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ, గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ నెట్ వర్క్ (జీఎస్టీయన్) సహకారంతో కొత్తగా బయోమెట్రిక్ ముఖ ప్రామాణిక (బయోమెట్రిక్ ఫేస్ అథెంటికేషన్ ) సదుపాయాన్ని నేటి నుండి అమల్లోకి తీసుకొస్తున్నామని

రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమీషనర్ ఎ.బాబు వెల్లడించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ధ్రువీకరణకు సంబంధించిన పరిశీలన ప్రక్రియను క్రమబద్ధీకరించి, జీఎస్టీ రిజిస్ట్రేషన్ దశలోనే నకిలీ చెల్లింపుదారులను గుర్తించి వారిని నిరోధించడం ఈ సరికొత్త సదుపాయ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. తద్వారా నకిలీ ఇన్ పుట్ టాక్సీ క్రెడిట్ (ఐటిసి)తో దుర్వినియోగాలకు పాల్పడకుండా వ్యవస్థను కాపాడటమే ఈ శాఖ లక్ష్యమని బాబు తెలిపారు.

ఆధార్ వివరాలను దుర్వినియోగం చేయకుండా, నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించకుండా ఈ ఆధునీకరించిన భద్రతా వ్యవస్థ అడ్డుకుంటుందని వివరించారు. అదే సమయంలో అమాయకులైన వ్యక్తులకు సంబంధించిన ఆధార్ వివరాలను వేరొకరు దుర్వినియోగం చేయకుండా కాపాడుతూ, చట్టబద్ధమైన పన్ను చెల్లింపుదారులు మాత్రమే ఈ సిస్టమ్ లో నమోదు అయ్యే భరోసాను కల్పిస్తుందన్నారు.

ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్ లో ఉన్న 12 జీఎస్టీ సేవా కేంద్రాల్లో పన్ను చెల్లింపుదారులు వేలిముద్రలు లేదా ఐరిస్ స్కానర్ ను ఉపయోగించి బయోమెట్రిక్ ప్రామాణికతను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.

అయితే, పన్ను చెల్లింపుదారులకు మరింత సులభంగా, అందుబాటులో ఉండేలా, జీఎస్టీఎన్ ఆండ్రాయిడ్ డివైజ్ (మొబైల్ ఫోన్లు లేదా టాబ్) లకు అనుకూలంగా ప్రత్యేకించి ఒక మొబైల్ యాప్ అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఈ కొత్త యాప్ ఎస్ కేంద్రాల్లోని బయోమెట్రిక్ ప్రామాణికత అధికారులు (బీఏవో) ఇకపై ఎలాంటి హార్డ్ వేర్ డివైజ్ ల అవసరం లేకుండా పరిశీలన ప్రక్రియను పూర్తిచేస్తారని, ఈ కొత్త మొబైల్ యాప్ బీఎఒ లకు లాగిన్ అవ్వడానికి అనుమతిస్తుందన్నారు. తద్వారా ఆధార్ వివరాలను నమోదు చేయడంతో పాటు, ముఖ ప్రామాణికత, పరిశీలన కొరకు ఫొటో తీసుకోవడం లాంటి ప్రక్రియనంతా ఒకసారి నిర్వహించేస్తారన్నారు. గతంలో బయోమెట్రిక్ పరిశీలన ప్రక్రియ మూడు దశలుగా నిర్వహించేవారని, బయోమెట్రిక్ వెరిఫికేషన్ విధానంలో కేవలం రెండు దశలలోనే పూర్తి చేస్తారని బాబు తెలిపారు.

# రూ.160 లక్షలతో తారు రోడ్డు ప్రారంభం

◆ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పాచిపెంట, మహానాడు:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు వేస్తానని, ఇచ్చిన హామీని నెరవేర్చామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పాచిపెంట మండలం, పణుకువలస పంచాయతీ చెరుకుపల్లి గ్రామం నుండి పారమ్మ గుడి వరకు సుమారు రెండు



కిలోమీటర్లు తారు రోడ్డు, అర కిలోమీటర్ సీసీ రోడ్డును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చీపురువలస గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. ఆగస్టులో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశానని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో చాలా శిలా ఫలకాలు పెట్టారని, కానీ పనులు చేయడానికి నిధులు విడుదల చేయలేదన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రతీ మండలానికి సుమారు ఇరవై కోట్ల రూపాయల మేరకు పనులు మంజూరు చేసామని తెలిపారు. శంబర పోలమ్మ గుడి వరకు రోడ్డు వేయించామని, గవరపల్లి ముత్యాలమ్మకు గుడి కట్టించి రోడ్డు వేయించినట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమయానికి పెన్షన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెలా ఒకటవ తారీకునే జీతాలు అందిస్తోందని తెలిపారు. చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల ప్రజల ఆకలి తీర్చాలని ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసేసి, పేదల కడుపు కొట్టిందని కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాచిపెంట తహశీల్దార్ రవి, మండలాభివృద్ధి అధికారి డి. వి.కె.పాత్రో, గిరిజన అభివృద్ధి సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి.సంతోష్, అసిస్టెంట్ ఇంజనీర్ బి.వి.వి. సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖగోళ ప్రాముఖ్యత లేని "జనవరి ఫస్ట్"

డిసెంబర్ 31 రోజున అందరికీ ఎక్కడ లేని హడావుడి.. ఎందుకంటే న్యూ ఇయర్ అట.. అర్ధరాత్రి 12 గంటలకు కొత్త సంవత్సరం మొదలవుతుందని సంబరాలు చేసుకుంటారు. మీరంతా సంబరాలు చేసుకుంటే ఎలాంటి అభ్యంతరాలు లేవు. కానీ మనం సమగ్రమైన భారత కాలమానాన్ని మరచి పోయి, అర్ధంలేని గ్రెగోరియన్ (ఆంగ్ల) క్యాలండర్ ను అనుస రిస్తున్నాం అని గమనించాలి.

భారతీయ కాలమానం ప్రకృతికి చాలా దగ్గరగా ఉంటుంది. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకృతికి విరుద్ధం. ఎలాగో గమనించండి.

భారతీయ కాలమానం ప్రకారం సూర్యోదయంతో దినం మొదలవుతుంది. మనకు ఒక రోజు అంటే ఇవాళ తెల్లవారుఝాము నుండి మరునాటి తెల్లవారు వరకూ. కానీ గ్రెగోరియన్ క్యాలండర్ మాత్రం అర్ధరాత్రి పూట దినం మొదల వుతుంది. అది తిరిగి అర్ధరాత్రి వరకూ కొన సాగుతుంది.

సృష్టిలో ఏ ప్రాణి అయినా తెల్లవారు ఝామునే నిద్ర లేస్తుంది.. మనుషులంతా ఉదయాన్నే నిద్ర లేచి దైనందిన కార్యక్రమాలకు సిద్ధమవుతాం. పక్షుల కిలకిలరావాలు సుమధురంగా వినిపించేది. తోటల్లో పూవులు వికసిస్తాయి. ఆవులు దూడలకు పాలను ఇస్తాయి. మరి ఈ చర్యలన్నీ అర్ధరాత్రి జరగడం మీరెప్పుడైనా చూశారా?

ప్రకృతి నియమాల ప్రకారం సాగే ఈ చర్యలు గ్రెగోరి యన్ క్యాలెండర్ ప్రకారం అర్ధరాత్రి పూట జరగడం మీరు ఎక్కడైనా చూశారా?

మనం ఆలయాల్లో సుప్రభాత ప్రార్ధనలు తెల్లవారునే ఎందుకు చేస్తాం? అర్ధరాత్రి ఎందుకు చేయం. మన పండు గలు భారతీయ కాలమానం ప్రకారమే జరుపుకుంటున్నం. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ఎప్పుడైనా జరుపుకుంటు న్నామా?

భారతీయ సాంప్రదాయం ప్రకారం ఉగాదితో నూతన సంవత్సరం ఆరంభం అవుతుంది. సూర్యమానమైనా, చంద్రమానమైనా గ్రహాల గమనం, ప్రకృతి ధర్మాల ప్రకారం మన కాలమానం రూపుదిద్దుకుంది.




జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం అని చెప్పడానికి సరైన ప్రమాణాలు లేవు. రోమన్లు, గ్రీకులు పాటించే గ్రెగోరి యర్ క్యాలెండర్ కాలగమనంలో అనేక మార్పులకు లోనైంది. యూరోప్ దేశాల వలస పాలన ద్వారా ప్రపంచ దేశాలన్నిట పైనా బలవంతాన రుద్దబడింది. ఆంగ్లేయుల ద్వారా మన దేశానికి దాపురించింది.

నిజానికి స్పష్టమైన కాలగణన ఉన్నభారతీయ కాల మానమే ప్రపంచానికి ఆదర్శం. గ్రెగేరియన్ క్యాలండర్లో ఎన్నో లోపాలు కనిపిస్తాయి.

మనం నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాల్సింది ఉగాది రోజునే, జనవరి 1వ తేదీన జరుపుకోవాలని నియమం ఏమీ లేదు. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా గ్రెగోరియన్ క్యాలెండర్ ను అనుసరిస్తున్నాయి. దీన్ని మనం క్యాలెండర్ మార్పుగానే గుర్తించాలి.

# రవాణా శాఖ ఉద్యోగులు, యూనిఫాం కొత్త లోగోను ధరించాలి

◆ జనవరి 1 నుండి జనవరి 31 వరకు జరిగే జాతీయా రోడ్డు భద్రతా మాసాన్ని విజయవంతం చేయండి

◆ ఆర్టీసీలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి-రవాణా శాఖ ఆర్టీసీ అధికారులతో జూమ్ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్: రవాణా శాఖ- ఆర్టీసీలో తాజా పరిస్థితి గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఎంత వరకు అమలయ్యాయి రేపటి నుండి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసం కార్యక్రమాన్ని గ్రామగ్రామాన విజయవంతం చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడానికి తీసుకోవల్సిన చర్యల పై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశాన్ని నిర్వహించారు. జూమ్ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ పాల్గొన్నారు.

జనవరి 1 నుండి జనవరి 31 వరకు జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసం విజయవంతం చేసి రోడ్డు భద్రత పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న 97 ఆర్టీసీ డిపో లు ,62 రవాణా కార్యాలయాల్లో భద్రతా నియమాలు తో అవగాహన కల్పిస్తూ బానర్ ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ఐఏఎస్, ఐపీఎస్ లు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు.

విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో రోడ్డు భద్రతా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో కార్యక్రమాలు చేపట్టాలని డీజీపీ జితేందర్ కి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో లో కూడా గ్రామీణ స్థాయి నుండి ఈ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలునిచ్చారు. ఆర్టీసీలో కొత్త బస్సుల యాక్షన్ ప్లాన్ పై అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ లో కొత్తగా నియామకం కానున్న ఉద్యోగాల భర్తీ ,ఇప్పటికే పెద్దపల్లి ఏటూరు నాగారం లకి మంజూరు చేసి ఆర్టీసీ బస్సు డిపోల పురోగతి పై అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ లో కారుణ్య నియామకాలు పెండింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు.మధిర ,కోదాడ , హుజూర్ నగర్ ,మంథని, ములుగు బస్ స్టేషన్లో పునరాభివృద్ధి తదితర వాటిపై మంత్రి పొన్నం ప్రభాకర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, జేటిసి లు , డీటీసి లు ,ఆర్టీవో లు , ఆర్టీసీ ఈడీ లు , ఆర్ఎం లు పాల్గొన్నారు.

# వాజపేయి శతజయంతి సంవత్సరంలో రాష్ట్రంలో నదుల అనుసంధానం

◆ రాజకీయాలకు అతీతంగా హైందవ శంఖారావం

◆ బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారథి

విజయవాడ: బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్య క్రమంలో వచ్చిన ఫిర్యాదులను 95 శాతం పరిష్కరిస్తున్నాం అని ఆదోని ఎంఎల్ఏ పార్ధసారథి అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమం ,వారధిలో పాల్గొన్న

ఆదోని ఎంఎల్ఏ పార్ధసారథి ఈ సందర్భంగా పాత్రికేయు లతో పార్ధసారధి మాట్లాడుతూ.. తెలుగుతల్లికి జలహారతి పేరుతోనదుల అనుసంధానం భారతీయ జనతా పార్టీ ఆహ్వానిస్తోంది.నదుల అనుసంధానం అప్పటి ప్రధాని వాజ్ పేయ్ నాటి ఆలోచన విధానం.అటల్ బిహారీ వాజ్ పేయ్ శతజయంతి సంవత్సరం లో నదుల అనుసంధానం చేయడం నిజంగానే గేమ్ ఛేంజర్ గానే పరిగణించాలి.

80 లక్షల జనాభాకు తాగునీరు, 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు, 22.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరణ, పరిశ్రమలకు 20 టిఎంసిల జలాలు అందించడం లక్ష్యంగా జలహారతిలో కార్యక్రమం రూపొందించడం జరుగుతోంది. గోదావరి నీటిని క్రుష్ణా నదికి తరలించడం ద్వారా నదుల అనుసంధానం వేగవంతం చేయడం ఎన్డిఏ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా శస్యశ్యామలంగా మారుతుందని బిజెపి భావిస్తోందని ఎమ్మెల్యే వివరించారు.

రాష్ట్రంలో వాజ్ పాయ్ కల నేరవేరబోతోందన్నారు. వైసీపి ప్రభుత్వంలో సాగునీటి వ్యవస్థ అస్థవ్యస్థం అయితే ఇప్పుడు ఇరిగేషన్ వ్యవస్థను చంద్రబాబు గాడిలో పెడుతున్నారని ఎమ్మెల్యే కితాబునిచ్చారు. జనవరి 5 వతేదీన జరగే హైందవ శంఖారావం రాజకీయపార్టీలకు అతీతంగా దేవాలయాల పరిరక్షణ కోసం దేశ వ్యాప్త ఉధ్యమంలో భాగంగానే ఇక్కడ హైందవ శఖారావం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. రెండులక్షల మందితొ హైందవ శంఖా రావం జరుగుతుందని ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరిస్తున్నాయన్నారు.

ధర్మాచార్యుల ఆధ్వర్యంలో దేవాలయాలు అభివృద్ధి జరగాలని ఇప్పటికే చాలా దేవాలయాలు ఆస్థులు ఆక్రమణలో ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకుని దేవాలయాల అభివృద్ధికి నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. దేవా లయాల మాన్యాలను రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావానికి వచ్చే వారికి ఏర్పాట్లు జరగబోతున్నాయన్నారు.

గత వైసీపి ప్రభుత్వంలో హుండీ ఆదాయాలను పక్కదోవ పట్టించారు.గత ప్రభుత్వ చీకటి జీఓలతో ఆలయాల ఆదాయాలను వేరే విధంగా వినియోగించారు.ఎండోమెంట్



డిపార్ట్మెంట్ కు దేవుడి మీద భక్తి ఉందో లేదో కానీ హుండీ మీద మాత్రం ఉంది.హుండీ డబ్బులు దేవుడికి కాకుండా సంక్షేమ పథకాలకు ఖర్చుపెడతున్నారు. చాలా దేవాలయాలు ధూపదీప నైవ్యేద్యాలు అందక విలవిల లాడుతున్నాయి

రాజకీయాలకు అతీతంగా దేవాలయాలకే ఖర్చు చేయాలని విశ్వహిందూ పరిషత్ ఆలోచన

ధూప దీప నైవేద్యాలకు కాకుండా వేరే విధంగా వినియోగిస్తున్నారు.హైందవ శంఖారావం రాజకీయ కార్యక్రమం కాదు. అన్ని రాజకీయ పార్టీలు, సాధు సంత్ లు కూడా వస్తారు..ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కావాలనేది మా లక్ష్యం. ప్రభుత్వాలు వేసే పాలకమండళ్ళకి, ఎండోమెంట్ డిపార్ట్మెంట్కి దేవాలయాలపై అంత భక్తిశ్రద్ధలు ఉండక పోవచ్చున్నారు.

పాత్రికేయుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర నాయకుడు ఉప్పలపాటి శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ బుధవారం 01, జనవరి 2025



# గాయత్రి విద్యార్థుల ప్రతిభ

శ్రీకాకుళం, మహానాడు: విజయవాడ వేదికగా డిసెంబర్ 28,29 తేదీలలో జరిగిన ఆరో ప్రపంచ తెలుగు రచయిత ల మహాసభ లో స్థానిక గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల విద్యార్థులు వివిధ అంశాలలో పాల్గొన్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు ఒక ప్రకటన లో తెలిపారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో పదహారు మంది విద్యార్థులు కథ, కవిత, వ్యాసం వంటి విభాగలలో పాల్గొన్నారని, ప్రతిభ కనబరచి జ్ఞాపిక, ప్రశంసా పత్రం పొందారన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేత జీవీ స్వామి నాయుడు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ సంయుక్త, కరస్పాండంట్ రంగారావు,



వైస్ ప్రిన్సిపాల్ కేవీవీ సత్యనారాయణ, ఐక్యూఏసీ డాక్టర్ మార్తండ కృష్ణ, తెలుగు విభాగధిపతి భమిడిపాటి గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఏపీజీవీబీకి బై బై..!!

అమరావతి, మహానాడు:

దేశంలోనే తొలి గ్రామీణ బ్యాంకు ఖమ్మంలో ఏర్పాటైంది.. 1976 ఏప్రిల్ 30న అప్పటి సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి జలగం వెంగళ రావు 'నాగార్జున గ్రామీణ బ్యాంకు' పేరిట ఖమ్మం రైల్వే స్టేషన్ రోడ్డు వెంట దీన్ని ప్రారంభించారు. దేశంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను అందుబాటు లోకి తేవాలని అప్పట్లో ప్రధాని ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయం ప్రజలకు వరమైంది.

నల్గొండ, ఖమ్మం జిల్లాకు కలిపి ఆనాడు ఖమ్మం ప్రధాన కేంద్రంగా బ్యాంకు పని చేసింది.

బడుగు, బలహీన వర్గాలు, సన్న, చిన్నకారు రైతులకు పంట రుణాలతో పాటు వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు ఈ బ్యాంకు ఇతోధికంగా అప్పులు మంజూరు చేసింది. తద్వారా గ్రామీణ ఆర్థిక ముఖచిత్రం మారిపోయింది. వడ్డీ వ్యాపారుల నుంచి అన్నదాతలకు విముక్తి కలిగింది. అప్పటి వరకు సహకార బ్యాంకులు మినహా పెద్ద పెద్ద బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు బడా వ్యాపారులకు మాత్రమే అప్పులిచ్చేవి. గ్రామీణ బ్యాంకు మాత్రమే సామాన్యుల సేవే పరమావధిగా శాఖలను ఏర్పాటు చేసి అనతి కాలం లోనే ప్రజాదరణ పొందింది.

### మారిన బ్యాంకుల బోర్డులు

కొత్తగా ఏర్పాటయ్యే 'తెలంగాణ గ్రామీణ బ్యాంకు' పేరిట ఖమ్మం లోని ప్రాంతీయ కార్యాలయం వద్ద బోర్డు ఏర్పాటు చేశారు. ఖమ్మం నగరంలోని వివిధ బ్యాంకు శాఖల వద్ద పాత బోర్డులను తొలగించి కొత్త వాటిని అమర్చారు. ఉభయ జిల్లాల్లో జనవరి 1 నుంచి ప్రతి బ్యాంకుశాఖ వద్ద కొత్త బోర్డులు కనిపించనున్నాయి.

### బ్యాంకుల విభజన దేశంలోనే తొలిసారి..

ప్రస్తుతం ఏపీజీవీబీని విభజించి 'తెలంగాణ గ్రామీణ బ్యాంకు' గా మార్చుతున్న విషయం విదితమే. దేశ చరిత్రలో బ్యాంకుల విభజన జరగటం ఇదే ప్రథమం. ఇప్పటి వరకు బ్యాంకులను విలీనం చేశారే తప్ప విభజించ లేదు. నాగార్జున గ్రామీణ బ్యాంకు 2006లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుగా ఏర్పడింది. ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో విస్తరించిన ఈ బ్యాంకుతో పాటు వరంగల్ లోని కాకతీయ గ్రామీణ బ్యాంకు, మెదక్ లోని మంజీరా గ్రామీణ బ్యాంకు, మహబూబ్ నగర్ లోని సంగమేశ్వర గ్రామీణ బ్యాంకు, విశాఖపట్నం లోని విశాఖ గ్రామీణ బ్యాంకు లను కలిపి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ




వికాస్ బ్యాంకుగా ఏర్పాటు చేశారు. అదే విధంగా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) లో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ (ఎస్‌బీహెచ్), యూనియన్ బ్యాంకులో ఆంధ్రా బ్యాంకు, కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకు, ఇలా తదితర రకాల బ్యాంకు లను విలీనం చేశారు. తాజాగా ఏపీజీవీబీని విడగొట్టి రాష్ట్రంలో 'తెలంగాణ గ్రామీణ బ్యాంకు' గా మార్చుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీజీవీబీ పేరిట సేవలు కొనసాగ నున్నాయి.


బ్యాంకు పేరు మారుతున్న సందర్భంగా మంగళవారం వరకు ఖాతాదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నాం. అత్యవసరమైన ఖాతాదారు బ్యాంకు శాఖకు వెళ్లి రూ. 10 వేల వరకు విత్ డ్రా చేసుకునే అవకాశముంది. పెళ్లిళ్లు, అత్యవసర ఆరోగ్య ఖర్చుల నిమిత్తం అవసరమైనంత నగదును డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించాం. జనవరి 1 నుంచి యథావిధిగా బ్యాంకు పని చేస్తుంది.

# మాజీ ప్రధానికి పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేది

- సీఎం రేవంత్‌కు మధుసూదనా చారి బహిరంగ లేఖ

హైదరాబాద్, మహానాడు: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు సంతాపం తెలిపేందుకు శాసన మండలిని సమావేశపరచక పోవడం బాధాకరం.. పెద్దల సభకు సుదీర్ఘ కాలం పని చేసిన మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రంలోని పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేదని శాసన మండలి ప్రతి పక్షనేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. ఈ మేరకు ఆయన సీఎం రేవంత్ రెడ్డి కి స్వ దస్తూరి తో బహిరంగ లేఖ రాశారు. ఇది తన అభిప్రాయం కాదు... శాసనమండలి హృదయ వేదన. శాసన మండలిని చిన్న చూపు చూడటం తగదు, భవిష్యత్ లో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదు... అని సీఎం కు రాసిన లేఖలో సిరికొండ పేర్కొన్నారు.

**కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరి కలలు నెరవేరి, ప్రతి ఇంటా సంతోషాలు నిండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. 2025 అందరికీ ఆనందం, మంచి ఆరోగ్యం, సుఖ, శాంతులు, సమృద్ధిలు అందించాలన్నదే తన నూతన సంవత్సర శుభాకాంక్షలుగా పేర్కొన్నారు.**



# 2024లో విజయాల కన్నా.. వైఫల్యాలే ఎక్కువ!


- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రావు



హైదరాబాద్, మహానాడు: తెలంగాణ బిడ్డలకు మాజీ మంత్రి హరీష్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో ప్రభుత్వ పరంగా ఎందులో చూసినా విజయాల కన్నా.. వైఫల్యాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. ?ఎన్నికల సమయంలో ప్రజలకు కోటి ఆశలు చూపిన కాంగ్రెస్ పార్టీ.. ఏట్లో రాయి కాదు, కనీసం కూట్లో రాయి కూడా తీయలేదు. అభయ హస్తం ప్రజలను భయ పెట్టే, బాధ పెట్టే హస్తంగా మారింది. వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారంటీలు 390 రోజులు గడిచినా మొదలు కాలేదు. గ్యారంటీలు అమలు చేయమంటే గారడీల విన్యాసం చేస్తున్నారు. ఏడాది పాలన తర్వాత అనేక సర్వే ఏజెన్సీలు ప్రజల మూడ్ తెలుసుకునే ప్రయత్నాలు చేశాయి. ఏ సర్వేలో కూడా రేవంత్ కు పాస్ మార్కులు కూడా రాలేదు. ఎవరిని అడిగినా రేవంత్ ను తిడుతున్నరు అనే సమాధానం వస్తోంది.

డిక్లరేషన్లు అమలు చేసే బదులు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. ప్రశ్నిస్తే పగబడుతున్నారు ..పాలసీ ఏదీ అంటే పోలీసులను పంపుతున్నారు. కిట్ల స్థానం లో కాంగ్రెస్ మార్కు తిట్లు వచ్చాయ్. ఎన్నికలపుడు బోనస్ మాటలు.. ఇపుడేమో బోగస్ మాటలు

ఎన్నికలప్పుడు అన్ని పంటలకు బోనస్ అన్నారు. ఇపుడు ఒక పంటకు మాత్రమే అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అవుతున్నాయి. రుణ మాఫీ చివర విడత చెక్కు అని హంగామా చేశారు. ఇంకా డబ్బులు రైతుల అకౌంట్లలోనే జమ కాలేదని హరీష్ విమర్శించారు. ఆరు గ్యారంటీలతోపాటు, మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 420 అంశాలను అమలు చేయండి. రాజకీయ కక్షలు మానండి.. రాష్ట్రం అభివృద్ధి కక్ష్యలో పరిభ్రమించేట్టుగా పాలన సాగిం చండని ఆయన హితవు పలికారు.



**2025 సంవత్సరం ప్రజల ఆనంద సంవత్సరం కావాలని, ఈ సంవత్సరంలో సుఖసంతోషాలు వెల్లి విరియాలని, సంపద సమృద్ధిగా కలగాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.**

## 2024 సంవత్సరానికి తెలంగాణ రవాణా శాఖ

# ఎన్నో విజయాలతో ముగింపు

- ఎలక్ట్రికల్ వెహికిల్ పాలసీ, స్క్రాప్ పాలసీ లాంటి సంస్కరణలు
- రోడ్డు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దు
- ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో మహిళా సాధికారత
- ఇప్పటి వరకు 125.50 కోట్ల మంది మహిళలు, 4225 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం చేసిన రికార్డు
- ఆర్టీసీలో ఎన్నో సంస్కరణలు కొత్త బస్సుల కొనుగోలు ఎలక్ట్రిక్ బస్సులకు ప్రాధాన్యత

హైదరాబాద్: 2024లో ప్రజా పాలనలో రవాణా శాఖ అత్యుత్తమ ప్రదర్శన కబర్చింది మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతర కృషి తో రవాణా శాఖ అన్ని రంగాల్లో విజయం సాధించింది. ఇక ఆర్టీసీ లో మహిళలకు ఉచితంగా ప్రయాణం రాష్ట్రం మహిళల ఆర్థిక వృద్ధి సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

మార్చి 15, 2024 న, తెలంగాణ వాహనాల కోసం వాహన రిజిస్ట్రేషన్ కోడ్‌లో TS నుండి TGకి మార్పును రవాణా శాఖ ప్రవేశపెట్టింది.రాష్ట్రంలో నమోదైన వాహనాలకు ప్రత్యేక గుర్తింపును కల్పించేందుకు ఈ మార్పును అమలు చేశారు. ఇప్పటివరకు 8,04,255 వాహనాలు Tg లో రిజి స్ట్రేషన్ చేసుకున్నాయి.

ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీలో జీహెచ్ఎంసీ పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ వచ్చిన తరువాత నవంబర్ 16 నుండి డిసెంబర్ 30 వరకు 8497 ఎలక్ట్రిక్ వాహనాలు కొను గోలు చేయబడ్డాయి.ఒక రోజులో వాహనాలు ప్రయాణించే కిలోమీటర్ల సంఖ్య కూడా పెరుగుతూ ఏటా 6-8% అదనపు కార్బన్ ఫుట్ ప్రింట్‌కు దారి తీస్తోంది. ఇంధన వినియోగం కూడా సంవత్సరానికి 8-10% పెరుగుతూ అధిక నలుసు పదార్థం మరియు కార్బన్ డయాక్సైడ్‌కు దారి తీస్తుంది.

వాహనాల నుంచి వెలువడే పర్టిక్యులేట్ మ్యాటర్ మరియు శబ్ద కాలుష్యం వల్ల వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి, తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన మరియు రిజిస్టర్ చేయబడిన వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్డు పన్ను మరియు రిజిస్ట్రేషన్ ఫీజులను మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2సంవత్సరాల ప్రారంభ కాలానికి తెలంగాణలో 31.12. 2026 వరకు ఈ పాలసీ అమలులో ఉండనుంది.సాధారణ పెట్రోల్/డీజిల్ కారుతో పోల్చితే ఎలక్ట్రిక్ కారు వినియోగంపై సంవత్సరానికి నిర్వహణ మరియు ఇంధన వ్యయంలో మొత్తం అంచనా పొదుపు సంవత్సరానికి రూ.1,00,000 వరకు ఉంటుంది. రవాణా శాఖకు ఇప్పటి వరకు ప్రత్యేక లోగో లేదు. రవాణా శాఖకు ప్రత్యేకంగా కొత్త లోగోను మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ప్రభుత్వం ఆమోదించింది.

ఇది మన రహదారులపై పర్యావరణ సుస్థిరత మరియు భద్రత దిశగా ఒక ప్రధాన అడుగు. పాఠశాలల్లో పిల్లల ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులు చిన్నవయసులోనే పిల్లలకు ట్రాఫిక్, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ




సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని డిపార్ట్‌మెంట్ నిర్ణయించింది.ఇక ఆర్టీసీలో ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరిగింది. మహిళల సాధికారికతే లక్ష్యంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని పెద్ద ఎత్తున మహిళలు వినియోగించుకుంటున్నారు.ఇప్పటి వరకు 125.50 కోట్ల మంది మహిళామణులు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. రూ.4225.00 కోట్ల రవాణా ఖర్చులను ఆదా చేసుకున్నారు. మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీంను విజయవంతంగా అమలు చేయడంలో ఆర్టీసీ ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తున్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం ప్రతి రోజు సగటున 58 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. మహాలక్ష్మి స్కీం ప్రారంభించక ముందు 45 లక్షల మంది రాకపోకలు సాగించేవారు. మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీంను అమలు చేయడం వల్ల ప్రతి రోజు సగటున దాదాపు 12 లక్షల మంది ప్రయాణికులు పెరిగారు. గతంతో పోల్చితే 27 శాతం మంది అదనంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు.

మహాలక్ష్మి అమలుకు ముందు 40 శాతం మంది మహి ళలు బస్సుల్లో ప్రయాణిస్తే.. ఇప్పుడా సంఖ్య 65 శాతానికి పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళలతో పాటు ఆర్టీసీకి ఆర్థికంగా మేలు చేస్తోంది. రవాణా చార్జీలను మహిళలు ఆదా చేసుకుంటున్నారు. జీరో టికెట్ల నగదును ఆర్టీసీకి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రీయంబర్స్ చేస్తుం డటంతో ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల బాటల్లోకి వెళ్లింది.

కొత్త బస్సుల కొనుగోలు మహాలక్ష్మి పథకం అమలు వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది. ఆ రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొత్త బస్సులను కొనుగోలు చేస్తోంది. ఏడాది కాలంగా 1389 కొత్త బస్సులను అందు బాటులోకి తెచ్చింది. మొదటిసారిగా హైదరాబాద్- శ్రీశైలం మార్గంలో 10 రాజధాని ఏసీ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. హైదరాబాద్ నుంచి పలు జిల్లా కేంద్రాలకు 75 డీలక్స్ బస్సులను వాడకంలోకి తెచ్చింది.

అలాగే, రాజధాని హైదరాబాద్ లో 125 మెట్రో డీలక్స్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. పర్యావరణహితమైన ప్రయాణ అనుభూతిని కలిగించడంతో పాటు కాలుష్య నివారణకు హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ లలో 251 ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ ప్రారం భించింది. హైదరాబాద్ లో353, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, నల్లగొండ, సూర్యాపేటలో 446 ఎలక్ట్రిక్ బస్సులను 2025 మార్చి నాటికి అందుబాటులోకి రానున్నాయి.

గ్రేటర్ హైదరాబాద్ లో కాలుష్య నివారణ కోసం సిటీలో మొత్తం ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా ప్లాన్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ ప్లాన్ చేస్తోంది. దశల వారీగా 2400 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయి.ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 2017 పీఆర్సీని ప్రకటించడం జరిగింది. 21 శాతం ఫిట్ మెంట్ తో కూడిన వేతనాన్ని ఈ ఏడాది మే నెల నుంచి ఉద్యోగులకు సంస్థ అందజేస్తోంది. ఈ పీఆర్సీ వల్ల 42057 ఉద్యోగులకు, 11014 రిటైర్డ్ ఉద్యోగులకు లబ్ధిచేకూరింది. ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు పెద్ద పీట వేస్తూ హైదరాబాద్ తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దడం జరిగింది. ఈ ఆస్పత్రిలో పూర్తిస్థాయి ఎంఆర్ఐ, సిటీ స్కాన్ సౌకర్యంతో పాటు ఎమర్జెన్సీ వార్డు, 24 గంటల ఫార్మసీ, ఫిజియోథెరఫి యూనిట్ కొత్తగా ఏర్పాటు. ఆర్టీసీలోని ప్రతి ఒక్క ఉద్యోగికి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ పేరుతో వైద్య పరీక్షలను నిర్వహించి.. వారి హెల్త్ ప్రొఫైల్స్ ను ఆర్టీసీ రూపొందించింది.

ఏడాదిలో బస్ ఆన్ కాంట్రాక్ట్ కింద 15171 బస్సులను పెళ్లిళ్లు, ముహుర్తాలు, విహారయాత్రల కోసం అద్దెకు ప్రజలు బుకింగ్ చేసుకున్నారు. కార్గో సేవలను మరింతగా విస్తరించడంలో భాగంగా రాజధాని హైదరాబాద్ లో పార్శిళ్ల హోం డెలివరీ సదుపాయాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను సంస్థ అందిస్తోంది. అందులోభాగంగా బస్సుల కదలికలను పసిగట్టేందుకు 9320 బస్సులకు ట్రాకింగ్ సదుపాయాన్ని సంస్థ ఏర్పాటు చేసింది.

ఆ బస్సులను గమ్యం యాప్ నకు అనుసంధానం చేయడం జరిగింది. ప్రసిద్ధమైన మేడారం జాతరకు భక్తుల సౌకర్యార్థం 3515 ప్రత్యేక బస్సులను సంస్థ నడిపింది. 19 లక్షల మంది భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసింది. శ్రీ రామనవమి సందర్భంగా 47,092 మంది భక్తులకు భద్రాద్రి రాములోరి తలంబ్రాలను లాజిస్టిక్స్ విభాగం అందజేసింది.

# 'దర్శి' అభివృద్ధి బాధ్యత నాది!

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విన్నపానికి సీఎం భరోసా

యలమంద, మహానాడు: దర్శి అభివృద్ధికి సహకరించాలని, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడిని కోరారు. పల్నాడు జిల్లా, నరసరావుపేట నియోజకవర్గం లోని యలమందలో పంపిణీ కార్యక్రమానికి మంగళవారం హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకు వెళ్ళారు.



మండలాల మధ్య రాకపోకలకు అంతరాయం లేకుండా దొనకొండ - దర్శి మధ్య రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా దర్శి పట్టణంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గ్రామాల రోడ్ల అభివృద్ధికి పంచాయతీరాజ్ నిధులను మంజూరు చేయాలని, దొనకొండ పారిశ్రామిక అభివృద్ధి, దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, మంచినీరు, సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని సీఎంకు వినతి పత్రాన్ని అందజేశారు.

ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతున్నట్టు.. ఏడు నెలల కాలంలో దర్శి నియోజకవర్గంలో చేపట్టిన పలు కార్యక్రమాలను ముఖ్యమంత్రికి డాక్టర్ లక్ష్మి వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి దర్శి అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు లక్ష్మి మీడియాకు తెలిపారు.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 01, జనవరి 2025

## సభ్యత్వ నమోదులో రికార్డులు తిరగరాస్తున్న టీడీపీ!

- ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది సభ్యత్వ స్వీకరణ
- కేడర్ విన్నపం మేరకు మరో 15రోజుల గడువు పొడిగింపు

**అమరావతి, మహానాడు:**
సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. ఇప్పటివరకు దాదాపు 94 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 26వ తేదీన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత 63 రోజుల్లో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది సభ్యత్వం తీసుకున్నారు. వాస్తవానికి ఈరోజు (31-12-2024)తో సభ్యత్వ నమోదు గడువు ముగిసినప్పటికీ పండుగ వరకు పొడిగించాల్సిందిగా అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కు వినతులు అందాయి. పార్టీ కేడర్ తో పాటు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15రోజుల పాటు సభ్యత్వ నమోదు గడువు పెంచాలని అధిష్టానం నిర్ణయించింది.

గతానికి భిన్నంగా ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో దేశంలో మరెక్కడా లేనివిధంగా గత అయిదేళ్ళలో కార్యకర్తల సంక్షేమం కోసం రూ.138 కోట్లు ఖర్చు చేశారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ. 5లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. సభ్యత్వ నమోదులో నెల్లూరు సిటీ మొదటి స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం... నెల్లూరు సిటీ - 1,46,966, పాలకొల్లు - 1,44,992, ఆత్మకూరు - 1,34,584, రాజంపేట - 1,29,783, కుప్పం - 1,28,496, ఉండి - 1,14,443, గురజాల - 1,08,839, వినుకొండ - 1,05,158, మంగళగిరి - 1,04,122, కళ్యాణ దుర్గం - 1,00,325, సభ్యత్వాలతో ముందు వరసలో ఉన్నాయి.

## కొత్త ఏడాదిలో ప్రజలందరి కలలు నెరవేరాలి, సంతోషాలు నిండాలి: జీవీ

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**వినుకొండ, మహానాడు:**
కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరి కలలు నెరవేరి, ప్రతి ఇంటా సంతోషాలు నిండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. 2025 అందరికీ ఆనందం, మంచి ఆరోగ్యం, సుఖ, శాంతులు, సమృద్ధిలు అందించాలన్నదే తన నూతన సంవత్సర శుభాకాంక్షలుగా పేర్కొన్నారు. నవ్యాంధ్ర నిర్మాణ శ్రామికుడు సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి కోసం అందరు కలిసి కట్టుగా పనిచేద్దామని మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో చీఫ్ విప్ జీవీ పిలుపునిచ్చారు. ముఖ్య మంత్రి చంద్రబాబుది, తనది ఒకటే లక్ష్యమని, పంట పొలాలు పచ్చగా ఉండాలి, ప్రతి ఒక్క లోగిలి ఆనందం, ఆరోగ్యాలతో ఉండాలన్నారు. అలానే అమరావతి, పోలవరం, నదుల అను సంధానం పూర్తయి రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది దేశంలోనే అగ్రగామిగా నిలవాలి. ప్రపంచంలోనే ఆంధ్రుల ఖ్యాతి రెపరెప లాడాలని కోరుకుంటన్నా అంటూ వినుకొండ నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కొత్త ఏడాది ఎన్నో కొత్త అవకాశాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రం నలు



వైపులా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఈ కొత్త ఏడాదిని ఉత్సాహంగా స్వాగతిద్దాం పిలుపునిచ్చారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.




నక్కా ఆనంద బాబు | వేమూరు నియోజకవర్గం శాసనసభ్యులు
పొలిట్ బ్యూరో సభ్యులు - మాజీ మంత్రివర్యులు





## మంత్రి నారా లోకేష్ సహకారంతో..

- 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ
- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో ఉచిత శిక్షణ, కుట్టు మిషన్లు
- శిక్షణ పొందిన 67వ బ్యాచ్‌కు ధ్రువపత్రాల పంపిణీ
- కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళలు

**మంగళగిరి, మహానాడు:**
మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న30 మంది మహిళలకు సోమవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 67వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు అందజేశారు. మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య మాట్లాడుతూ నైపుణ్యం ఉన్న ఆర్థిక పరిస్థితులు సహకరించక ఇంటికే పరిమితమైన మహిళలకు అవకాశాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మంత్రి నారా లోకేష్ స్త్రీశక్తి ద్వారా కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ, దుగ్గిరాల మండలం టీడీపీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల, చిలువూరు ఎంపీటీసీ సి.హెచ్, రోజమ్మ, బి.ఉమాదేవి భాయ్, యలమంచిలి పద్మజ, వాసా పద్మ, కె. అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీలో అలక్ష్యం వద్దు

- అధికారులను హెచ్చరించిన మంత్రి నాదెండ్ల

**గుంటూరు, మహానాడు:**
గుంటూరు జిల్లా, తెనాలి మార్కెట్ యార్డును మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం పరిశీలించారు. ఎరువులు పంపిణీ విషయమై నేరుగా రైతులతో మాట్లాడారు. అయితే, రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎరువుల కోసం ఉదయం వస్తే సాయంత్రం వరకు మార్కెట్ యార్డ్ లోనే ఉంచుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం అయిదు గంటల లోపు ఎరువులు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అనేక ప్రాంతాల్లో ఎరువుల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం తరుపున ప్రతి ఒక్క రైతుకు న్యాయం చేస్తామని చెప్పారు. రైతులు



ఎవరు ఆందోళన చెందొద్దు.. రైతుల నుంచి ఒక్క ఫిర్యాదు వచ్చిన కచ్చితంగా స్పందిస్తాం. రైతుల పడుతున్న ఇబ్బందులను నేరుగా అడిగి తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చాను అని మంత్రి నాదెండ్ల తెలిపారు. రైతుల కొన్ని సమస్యలు నా దృష్టికి తెచ్చారు వాటిని వెంటనే పరిష్కరించాలని రైతులు ఇబ్బంది పడకూడదని అధికారులను ఆదేశించానన్నారు.

## చంద్రబాబు పాలనలో బీసీలకు పెద్దపీట

- మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, మహానాడు:** రాష్ట్ర పాలనా యంత్రాంగంలో అత్యంత కీలక స్థానంలో బీసీ వ్యక్తిని నియమించడం బీసీల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం. కొత్త సీఎస్‌గా విజయానంద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయం. బీసీ అధికారి అయిన కె. విజయానంద్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై హర్షం వ్యక్తం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ, నవ్యాంధ్రలో గానీ ఇప్పటి వరకు బీసీలకు సీఎస్ పోస్టు దక్కలేదని ప్రభుత్వ వర్గాలు తెలియజేస్తున్నాయి. కానీ చంద్రబాబు తొలి సారి బీసీ అధికారికి ఈ అగ్ర పదవిని కల్పించి చరిత్ర సృష్టించారు. బీసీలకు పదవులు ఇవ్వాలన్నా.. బీసీలకు పెద్దపీట వేసి వెన్నుదన్నుగా నిలవాలన్న అది టీడీపీ తోనే సాధ్యమని దీంతో



తేటతెల్లం అయ్యింది. కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన ప్రాధాన్యత చూస్తే ఇది బీసీల నామ సంవత్సరం ఏ2025 పిలవోచ్చు. అటు ప్రభుత్వంలోను ఇటు పార్టీలోనూ కీలక పదవుల్లో బీసీ నేతలకు ఉన్నత స్థానాల్లో కూర్చోబెట్టటంపై చంద్రబాబుకు బీసీల పట్ల ఉన్న ఉదార స్వభావం సుస్పష్టమౌతోందని మంత్రి అన్నారు.



కొల్లకుంటలో ఉదయమే పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు శేఖర్, 1వ వార్డు అధ్యక్షుడు అనిల్ కుమార్, సురేష్, మాజీ డీలర్ రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



పక్షవాతం వచ్చి కాలు, చేయి పని చేయకుండా పోయిన వ్యక్తికి ప్రజావాణి ద్వారా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇన్చార్జి డాక్టర్ జి. చిన్నారెడ్డి వీల్ చైర్ ను అందజేశారు.



ముండ్లమూరు మండలం, పశువుగల్లు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పంపిణీ చేశారు.



అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కాశీపట్నం మరియు కొత్తూరు పంచాయతీలో మాజీ మంత్రి, రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించి వృద్ధులకు వితంతులకు పెన్షన్ పంపిణీ చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, జనవరి 2025



## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే
# నిజమైన సంక్షేమం

(మొదటిపేజీ తరువాయి..)

### లబ్ధిదారులకు ఇంటికెళ్లి పింఛను అందజేత- స్వయంగా కాఫీ పెట్టిన ముఖ్యమంత్రి

లబ్ధిదారులు తలారి శారమ్మ, ఏడుకొండలు ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పింఛను అందజేశారు. ఏడుకొండలు ఇంట్లో ముఖ్యమంత్రి స్వయంగా కాఫీ చేశారు. కుటుంబసభ్యులకు ఇచ్చి తానూ తాగారు. అనంతరం వారితో మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఏడుకొండలు కుమారుడు ఇల్లు కట్టుకునేందుకు రుణంతో పాటు అతనికి స్వయం ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ నుంచి రూ. 5 లక్షల రుణం అందివ్వాలని అధికారులను ఆదేశించారు.

అలాగే ఏడుకొండలు సొంతగా నడుపుతున్న టైర్ల షాపుకు ప్రభుత్వం నుంచి రూ. 60 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మరో లబ్ధిదారు శారమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరోనాలో భర్తను కోల్పోయిన శారమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ చదువుదామనుకుంటున్న శారమ్మ కుమార్తెకు నీట్ కోచింగ్ ఇప్పించాలని, కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ. 3 లక్షల రుణం అందించాలని అధికారులను ఆదేశించారు.

### పేదలకు పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీదే

పేదరికం లేని సమాజం స్థాపించాలని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందుకెళ్తున్నాము. దేశంలో 64 లక్షల మంది పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీనే. అలాగే ప్రతినెలా పేదలకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రమూ ఏపీనే. అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెల నుంచి పింఛను ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాము.

ఒక రోజు ముందుగా 31వ తేదీనే పింఛను అందిస్తున్నాము. మంచి నాయకత్వం ఉంటే అంతా మంచే జరుగుతుంది. ప్రతి లబ్ధిదారునికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందాలన్నదే నా ఆశయం . సిబ్బంది ఇంటి దగ్గర పెన్షన్ ఇవ్వకుండా ఆఫీస్ లో ఇస్తే ఊరుకోము. వెంటనే మెమో పంపిస్తాము. ఫోన్లో జీపీఎస్ ద్వారా వెంటనే సమాచారం మాకు వచ్చేస్తుంది.

### గాడి తప్పిన పాలనను పట్టాలెక్కిస్తున్నాం

జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం గత ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ దారి మళ్లించేశారు. జే ట్యాక్స్‌కు భయపడి పారిశ్రామికవేత్తలు ఏపీ వైపే చూడలేదు. గాడి తప్పిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఇప్పటికే పేదవాళ్ల ఆకలి తీర్చడానికి 198 అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాము. అవసరమైతే మరిన్ని పెడతాం. చెత్తపై పన్ను ఎత్తేశాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశాం .మత్స్యకారుల ఉపాధి దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం.

మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10 శాతం కేటాయించాం. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే. డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్ ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాము. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకున్నాను. దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన మన్మోహన్ సింగ్ కు ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా మనం సంతాపం తెలపాలి.

### గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి

పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. నదుల అనుసంధానంతో నీటి కొరత తీర్చి, కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాము. వరదలతో గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. ఈ సంవత్సరం కృష్ణా నదికి వచ్చిన వరదలతో 800 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి – గోదావరి నుంచి 300 టీఎంసీల నీటిని ఒడిసిపట్టి బనకచర్లకు తరలిస్తే మన రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. ఆ దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము.

### కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల రుణం తీర్చుకోలేము. వారు పార్టీ కోసం చేసిన సేవలు వెలకట్టలేనివి. పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇస్తున్నాను. టీడీపీ సభ్యత్వాలు 90 లక్షలు దాటడం రికార్డు. 40 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా టీడీపీని అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ అభివృద్ధి అందించడమే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. పింఛన్ల పంపిణీ అనంతరం యలమందల గ్రామంలోని కోదండ రామాలయాన్ని ముఖ్యమంత్రి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.





























### కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు









జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 01, జనవరి 2025



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సచివాలయంలో సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన విజయానంద్ సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిశారు.



కొవ్వూరు టౌన్‌లో పలుచోట్ల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు



**నరసరావుపేట,మహానాడు:** రాష్ట్ర ప్రజలందరికీ టిడిపి ఫ్లోర్ లీడర్ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టాలని, సంక్షేమంతో ప్రజ లంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రైతన్నలకు అధిక దిగుబడులు, వ్యాపారస్తులు, విద్యార్థులకు, యువతకు ఇలా అన్ని వర్గాల వారికి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, యువత కొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని రాణించాలన్నారు. పల్నాడులో రోడ్లు, రహదారులు, నీటి వనరులు, కళా శాలలు, స్కూల్స్, ప్రాజెక్టులు ఈ కొత్త ఏడాదిలో పూర్తియ్యి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని, ప్రజలకు తోడుగా నిలుస్తాం అని అన్నారు.



నెల్లూరు నగరంలోని క్యాంపుకార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం-2025 క్యాలెండర్లను ఆవిష్కరించిన మంత్రి ఆనం





పల్నాడు జిల్లా పర్యటనలో యల్లమంద గ్రామం హెలీ ప్యాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆహ్వానం పలుకుతున్న జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర శాసన సభ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, నరసరావు పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు తదితరులు.







రాప్తాడు నియోజకవర్గం,ం రామగిరి మండల కేంద్రంలోని ఏళ్ళ నాగరాజు వ్యవసాయక్షేత్రంలో వరినాట్లు వేస్తున్న పెన్షన్ దారులైన రైతు కూలీలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను స్థానిక నాయకులు, అధికారులతో కలసి పంపిణీ చేసిన అనంతరం అదే వ్యవసాయ పొలంలో వరినాట్లు వేసిన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత







09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 01, జనవరి 2025

## 'కన్నప్ప' నుంచి ప్రీతి ముఖుంధన్ పోస్టర్



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం ఒక అప్డేట్ వస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. చెప్పినట్టుగానే ఈ భారీ ప్రాజెక్టు నుంచి ప్రతీ సోమవారం ఓ కీలక అప్డేట్ వదులుతున్నారు. సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్ బాబు, మోహన్ లాల్, మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్ వంటి వారు పోషించిన పాత్రల పోస్టర్స్ రిలీజ్ చేసి అంచనాలు పెంచిన కన్నప్ప టీం.. తాజాగా మరో బ్యూటిఫుల్ పోస్టర్ వదిలింది. ఈ సినిమాలో హీరోయిన్ ప్రీతి ముఖుంధన్ రోల్ ఎలా ఉండబోతుందో తెలుపుతూ తాజాగా బ్యూటిఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కన్నప్పలో ఆమె నెమలిగా కనిపించబోతుంది. అందంలో సహజం, తెగింపులో సాహసం, ప్రేమలో అసాధారణం, భక్తిలో పారవశ్యం, కన్నప్పను సర్వస్వం, చెంచు యువరాణి నెమలి అంటూ తాజాగా వదిలిన ఈ పోస్టర్ పై రాసిన పదాలు ఈ క్యారెక్టర్ పట్ల క్యూరియాసిటీ పెంచుతున్నాయి. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ పోస్టర్ వైరల్ గా మారింది.

## రిలీజ్‌కు సిద్ధమైన 'బ్రహ్మాండ'



మమత సమర్పించు చిత్రం 'బ్రహ్మాండ' చిత్ర సహనిర్మాత శ్రీమతి దాసరి మమత మాట్లాడుతూ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫైనల్ మిక్సింగ్ జరుపుకుంటుంది. త్వరలోనే ఆడియోను రిలీజ్ చేస్తామని చెప్పారు. నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ స్క్రిప్ట్ దశలో మేము అనుకున్నది అనుకున్నట్టుగా .. అంతకుమించి చిత్రీకరించాడు మా దర్శకుడు రాంబాబు గారు ఇప్పటివరకు ఎవరు చూడని చత్తీస్గడ్ మరియు కర్ణాటక లొకేషన్ లలో సినిమా ను చిత్రీకరించాం ముఖ్యంగా ఆమని గారు బలగం జయరాం గారు కొమురక్క గార్ల సహకారం మేము మరవలేము అని చెప్పారు . ఆడియో రిలీజ్ అవ్వగానే సినిమా విడుదల చేస్తామని అన్నారు . చిత్ర దర్శకుడు రాంబాబు మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఒగ్గు కళాకారుల నేపథ్యంలో వారి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్న చిత్రం ఇది. ఒగ్గు కథ తెలంగాణ జానపద కళారూపం. ఒగ్గు అంటే శివుని చేతిలోని ఢమరుకం అని అర్థం. ఈ పదం కేవలం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం.

## 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమాగా ప్రభాస్ 'కల్కి'

# మొత్తం ఫుల్ లిస్ట్ ఇదే.!



ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ప్రతి సంవత్సరం దేశంలోని సినిమాల క్రేజ్ గురించి సర్వే నిర్వహించి.. మోస్ట్ పాపులర్ విభాగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న సినిమాల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన సినిమాల జాబితాను ఐఎండీబీ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం అగ్ర స్థానంలో ఉండగా.. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న 'స్త్రీ 2' రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్‌లో ఉన్న సినిమాల జాబితా కూడా విడుదల చేసింది.

### కల్కి 2898 ఏడీ

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ'. ది గ్రేట్ లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, హీరోయిన్ దీపిక పదుకొనే వంటి గొప్ప యాక్టర్స్ నటించిన ఈ చిత్రం జూన్ 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో టాప్ పోజిషన్‌లో నిలిచింది.

### 'స్త్రీ 2'

కల్కి చిత్రం తర్వాత ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన చిత్రం 'స్త్రీ 2'. బాలీవుడ్ నటులు రాజ్ కుమార్ రావు, శ్రద్ధా కపూర్, పంకజ్ త్రిపాఠీ ప్రధాన పాత్రలో వచ్చిన ఈ సినిమాకు అమర్ కౌశిక్ దర్శకత్వం వహించాడు. ఐదేళ్ల కిందట బాలీవుడ్‌లో వచ్చిన 'స్త్రీ' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా వచ్చింది. ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.880 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో రెండో స్థానంలో నిలిచింది.







### మహారాజ

తమిళ నటుడు విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం మహారాజ. నితిలన్ సామినాథన్ దర్శకత్వం వహించాడు. జూన్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా కూడా ఈ ఏడాది మోస్ట్ పాపులర్ సినిమా రేస్‌లో నిలిచింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో మూడో స్థానంలో నిలిచింది.

### షైతాన్

బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్, కోలీవుడ్ నటులు ఆర్ మాధవన్, జ్యోతిక ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'షైతాన్. ఈ సినిమాకు క్వీన్, సూపర్ 30, గుడ్ బై లాంటి చిత్రాలను తీసిన వికాస్ బెహల్ దర్శకత్వం వహించాడు. చేతబడి(బ్లాక్ మ్యాజిక్) కాన్సెప్ట్‌తో మార్చి 08న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ చిత్రం కూడా ఈ ఏడాది మోస్ట్ పాపులర్ చిత్రంగా నిలిచింది. 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో షైతాన్ నాలుగో స్థానంలో నిలిచింది.


### ఫైటర్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన తాజా చిత్రం ఫైటర్ . సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథనాయికగా నటించగా.. అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25నప్రేక్షకుల ముందుకు వచ్చి డిజాస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా పరాజయం అందుకున్న కూడా పాపులర్ విభాగంలో సత్త చాటింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో ఐదో స్థానంలో నిలిచింది.

### మంజుమ్మెల్ బాయ్స్

మలయాళం నుంచి వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం 'మంజుమ్మెల్ బాయ్స్'. సర్వైవర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ మూవీ ఫిబ్రవరి 22న విడుదలై ఒక్క మలయాళంలోనే రూ.200 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇక ఇదే సినిమాను తెలుగులో ఏప్రిల్ 05న విడుదల చేయగా ఇక్కడ కూడా మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో ఆరో స్థానంలో నిలిచింది.

### భూల్ భులయ్యా 3



భూల్ భులయ్యా 3, కార్తీక్ ఆర్యన్ నటించిన హారర్ కామెడీ సీక్వెల్, బీటౌన్ ప్రేక్షకుల నుండి మంచి స్పందనను పొందింది. ఇందులో విద్యాబాలన్,మాధురీ దీక్షిత్, త్రిప్తి డిమ్రీ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో ఏడో స్థానంలో నిలిచింది.

### కిల్

బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ అందుకున్న చిత్రం కిల్. బాలీవుడ్ యువ నటులు లక్ష్ లాల్వానీ తాన్య మనక్తిలా, రాఘవ్ జుయల్ ప్రధాన పాత్రల్లో నటించగా.. సీనియర్ నటుడు ఆశిష్ విద్యార్థి కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమాకు నిఖిల్ నగేశ్ భట్ దర్శకత్వం వహించగా.. ధర్మా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం జులై 5న విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో ఎనిమిదో స్థానంలో నిలిచింది.







### సింగం ఎగైన్

అజయ్ దేవగణ్, కరీనా కపూర్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం సింగం ఎగైన్. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించాడు. దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే సినిమా కూడా ఈ ఏడాది పాపులర్ లిస్ట్‌లో చోటు సంపాదించింది. 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో 9వ స్థానంలో నిలిచింది.

### 'లాపతా లేడీస్'

బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ ప్రోడక్షన్‌లో వచ్చిన చిత్రం 'లాపతా లేడీస్'. అమీర్ ఖాన్ మాజీ భార్య కిరణ్ రావ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించింది. జమ్‌తారా వెబ్‌సిరీస్ ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ్ ఈ మూవీలో హీరోగా నటించగా.. భోజ్‌పురి నటుడు రవి కిషన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా మార్చి 1న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే ఈ సినిమా కూడా ఈ ఏడాది మోస్ట్ పాపులర్ జాబితాలో చోటు సంపాదించుకుంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144